నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
ఆదివారం | డిసెంబర్ 31, 2023 | www.navatelangana.com

ఆరు గ్యారెంటీలతో ఇంటింటా సంక్షేమ పథకాలు : దొంతి



నవతెలంగాణ-నర్సంపేట

రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలతో ఇంటింటా సంక్షేమ పథకాలను అందజేస్తుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 6,7 వార్డులు, మండలంలోని కమ్మపెల్లి, చంద్రయ్యపల్లిలో నిర్వహించిన ప్రజా పాలన అభయహస్తం గ్యారెంటీల ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ పథకాలకు అర్హులైన వారందరు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రజా పాలన ద్వారా నేరుగా ధరఖాస్తు చేసుకొనే అవకాశం కల్పించామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటస్వామి, కౌన్సిలర్ బత్తిని రాజేందర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంధం నరేందర్, మాజీ సర్పంచ్ చిలువేరు రజనీభారతి తదితరులు పాల్గొన్నారు.

మాస్క్‌లు తప్పని సరిగా ధరించాలి



నవతెలంగాణ-నర్సంపేట

కరోనా వ్యాప్తి చెందకుండా ముందు జాగ్రత్తగా మాస్కలను తప్పని సరిగా ధరించాలని ఏఎస్ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహాలు ఎర్రబోయిన రాజశేఖర్ కోరారు. శనివారం ఏఎస్ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ ఆ ధ్వర్యంలో పట్టణంలోని జిల్లా ఆసుపత్రి తదితర ప్రాం తాల్లో మాస్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ కరోనా జేఎన్1 వ్యాప్తిని అరిక ట్టడానికి ప్రతిఒక్కరు మాస్కులు ధరించి సానిటైజర్, సబ్బులతో శుభ్రపర్చుకోవాలన్నారు. జేఎన్1 వల్ల ప్రాణభయం లేనప్పటికీ వ్యాప్తి చెందకుండా ఉండడానికి బాధ్యతతో ప్రతి ఒక్కరు వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వయంకృషి సంస్థ కార్యదర్శి బెజ్జంకి ప్రభాకర్, ఏఎస్ఆర్ సంస్థ సభ్యులు రాము సేవక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల మరమ్మత్తుల నిర్వహణకు ప్రత్యేకయాప్

- జీడబ్ల్యూఎంసీ కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-వరంగల్

వాహనాల మరమ్మత్తుల సమర్థనిర్వహణకు ప్రత్యేక అప్లికేషన్ (ఆప్) సిద్ధం చేయనున్నట్లు బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా పే ర్కొన్నారు. జీడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో బాలసముద్రంలో నిర్వహిస్తున్న వాహన మరమ్మత్తుల కేంద్రాన్ని కమీ షనర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి వాహన మరమ్మత్తుల నిర్వహణ తీరును అధికా రులను అడిగి తెలుసుకుని వేగవంతంగా మరమ్మతులు చేయుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ షెడ్‌లో విధులు నిర్వహించే వర్క్ ఇన్‌స్పెక్టర్‌లు ఉదయం 5 గంటల నుండే షిఫ్ట్ ల వారిగా విధులు నిర్వహించేలా చూడాలని, వాహనాల మరమ్మతులు, పంక్చర్‌లు వేగవంతం చేయాలని, అదనంగా పంక్చర్‌లు చేసేవారిని నియమించాలని, వాహనాలకు అధికంగా అవసరమయ్యేవిడిభాగాలు బఫర్‌గా నిల్వ చేసుకోవడానికి షేడ్‌లో గోడౌన్ ఏర్పాటు చేయాలనిన్నారు. షెడ్‌లో ఉన్న హైమాస్ట్ లైట్స్ స్తంభాలకు సీసీ కెమెరాలు అమర్చడం వల్ల దొంగతనాలకు చెక్ పెట్టవచ్చునని, వాహనాలు మరమ్మత్తుల కోసం డేటాబెస్ తయారుచే యాలని, వాహనం షేడ్‌లోకి ప్రవేశించగానే ఆన్లైన్‌లో నమోదయ్యేలా చూడాలని, షేడ్‌లో నిరుపయోగంగా ఉన్న టైర్ లను బ్యూటిఫికేషన్ కోసం వినియోగించాలని, వాహనాలు ప్రతి నిత్యం రోజువారి ట్రిప్పులు చేసిన వివరాలు విధిగా నమోదు చేయాలని, సిబ్బంది కోసంషేడ్‌లో మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రతిపాదించాలని అన్నారు. అనంతరం వాహన ప్రవేశ నమోదు రిజిస్టర్ ను కమీషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈఈ సంజయ్‌కుమార్, ఏఈ సంతోష్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు గోల్కొండ శ్రీను, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు దరఖాస్తుల స్వీకరణ ఉండదు

నవతెలంగాణ-వరంగల్

నేడు రేపు ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించ బడవని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా నేడోక ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2 జనవరి నుండి 6 జనవరి వరకు ప్రతి రోజు రెండుషిఫ్ట్‌ల్లో ప్రజాపాలన కార్యకమం యధావిధిగా కొనసాగుతుందని దరఖాస్తులు లేవనే తప్పుడు ప్రచారంనమ్మి ప్రజలు ఆందోళనకు గురికావద్దన్నారు. జిరాక్స్ తీసిన బ్లాక్, వైట్ దరఖాస్తూ ఫారం ల ద్వారా కుడా దరఖాస్తు చేయవచ్చునని తెలిపారు.బల్దియా వ్యాప్తంగా 66 డివిజన్‌లలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ఎక్కడైనా దర ఖాస్తులు చేసుకోవచ్చుని, రేషన్‌కార్డు లేనివారు సైతం వారి ఆధార్ కార్డ్ జిరాక్స్ జత పర్చి దరఖాస్తు చేయవచ్చునని, ఒక కుటుంబం యూనిట్ గా ఒక దరఖాస్తు మాత్రమే సమర్పించాలని ఈ సందర్భం గా కమీషనర్ తెలిపారు. రేషన్‌కార్డు ఉన్నవారు,పెన్షన్ పొందుతున్నవారు తిరిగి వాటి కొరకు దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని కమిషనర్ తెలిపారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

నవతెలంగాణ-కాశిబుగ్గ

రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని ఎంజీఎం హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్ రాంప్రసాద్ అన్నారు. శనివారం దేశాయిపేటకు చెందిన సేవ స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి అయిత ఉషాభాస్కర్ 53సారి రక్తదానం చేసిన సందర్భంగా ఆయనకు ఆర్ఎంఓ రాంప్రసాద్ ప్రశంస పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆర్ఎంఓ రాంప్రసాద్ మాట్లాడుతూ సకాలంలో రక్తం అందక ఎంతోమంది మరణిస్తున్న సమయంలో భాస్కర్ తన వంతు బాధ్యతగా మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడంతో పాటు తన సంస్థ యొక్క బ్లడ్ డోనర్స్ వాట్సాప్ గ్రూప్ ద్వారా బాధితులకు రక్తదాతలతో రక్తదానం చేయిస్తుండడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ స్టాఫ్ నర్స్ ప్రేమలత,, ప్రసన్న రాణి, టెక్నీషియన్లు ప్రతిమ, శ్రీధర్, శ్రీనివాస్, రాజు, పాల్గొన్నారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఖానాపురం

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పరిపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి కటకం కల్పన అన్నారు. ఈ సందర్భంగా వారు శనివారం మండలంలోని అయోధ్య నగరంలో ఏర్పాటుచేసిన ప్రజా పరిపాలన గ్రామసభలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దరఖాస్తుదారులు అభయ హస్తం కింద అర్హులైన ఆరు గ్యారంటీ పథకాలను గుర్తించి దరఖాస్తు పూర్తి చేయాలని అన్నారు. పూర్తిచేసిన దరఖాస్తులను అందుబాటులో ఉన్న గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి అందించాలని అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు.

అవసరమైతే దరఖా స్తుల స్వీకరణ కౌంటర్లను పెంచి నిర్ణీత సమయంలోగా దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పసరగొండ రవి, తాసిల్దార్ కిరణ్ కుమార్, విద్యుత్ ఏఈ సంపత్, ఏపీఎం సుధాకర్, ఏఈఓ సంతోష్, పంచాయతీ కార్యదర్శి బత్తిని ఉష, సర్పంచ్ జరుపల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య శాఖ కార్యక్రమాలను పరిశీలించిన కేంద్ర బృందం



నవతెలంగాణ-మట్టెవాడ

వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించేందుకు కేంద్ర బృంద సభ్యులు సుశీల్ పాల్ గహలాట్ శనివారం హన్మకొండ జిల్లాలోని మలక్ పల్లి, వనమలకనిపర్తిని సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్‌భారత్ కార్డు కలిగి ఉండేలా చూడాలని కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకాలను ప్రజలకు అందేలా చూడాలన్నారు.ఎన్‌సిడి స్క్రీనింగ్, ఆయుష్మాన్ భారత్ కార్డ్స్, టిబి ముక్త్ భారత్ కార్యక్రమాలకు ప్రాధన్యత ఇవ్వాలని అయన తెలిపారు.కేంద్ర ప్రభుత్వ క్యాలండర్ లను ఆవిష్కరించి వికసిత్ సంకల్ప్ ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ బి.సాంబశివ రావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఎండి. యాకూబ్ పాషా, ఎన్‌సిడి అధికారి డాక్టర్ ఉమాశ్రీ, డిటిసిఓ డాక్టర్ హిమ బిందు, రాష్ట్ర ఎన్‌హెచ్ఎం నుండి శ్రీధర్, డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ అరవింద రెడ్డి, డాక్టర్ రమా, ఎన్‌హెచ్ఎం డిపిఓ శ్రీనివాస్, హెచ్ఈఓ భగవాన్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో ఉత్తేజం... బీఆర్ఎస్‌లో నిస్తేజం



- రాజకీయాలు రివర్స్
- 2020 పొలిటికల్ రౌండప్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాజకీయాలు 2023లో రివర్స్ అయ్యాయి. గత రెండు దఫాలుగా రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలన కొనసాగింది. 2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో సీన్ పూర్తిగా మారింది. 2018 ఎన్నికల్లో బిఆర్ఎస్ 10 స్థానాల్లో గెలవగా, కాంగ్రెస్ కేవలం రెండు సీట్లతో సరిపెట్టుకుంది. ఐదేండ్ల అనంతరం కాంగ్రెస్ 10 నియోజకవర్గాల్లో గెలిస్తే, బిఆర్ఎస్ 2 నియోజకవర్గాలకు మాత్రమే పరిమితమైంది. బిఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలు వ్యతిరేకంగా తీర్పునిచ్చారు. ఈ తీర్పును బిఆర్ఎస్ శ్రేణులు నేటికీ జీర్ణించుకోలేకపోతున్నాయి. 2018 ఎన్నికల్లో ములుగు, భూపాలపల్లినియోజకవర్గాల్లో మాత్రమే కాంగ్రెస్ గెలిచింది. అనంతరం భూపాలపల్లి నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన గండ్ర వెంకటరమణారెడ్డి బిఆర్ఎస్‌లో చేరారు. దీంతో ములుగు ఎమ్మెల్యే సీతక్క మాత్రమే కాంగ్రెస్‌లో కొనసాగింది. అలాంటి పరిస్థితి నుండి కాంగ్రెస్ బిఆర్ఎస్ స్థానాన్ని ఆక్రమించగా, గతంలోని కాంగ్రెస్ స్థానాన్ని బిఆర్ఎస్ ఆక్రమించింది. తాజాశాసనసభ ఎన్నికల్లో స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ నియోజకవర్గాల్లో మాత్రమే బిఆర్ఎస్ నుండి పోటీ చేసిన కడియంశ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయం సాధించారు. మిగతా 10 నియోజకవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ కోటగా మారింది. ఈ ఏడాది బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, జడ్పీ ఛైర్మన్లు కుసుమ జగదీశ్, పాగా సంపత్‌రెడ్డిలు మృతిచెందారు. ఎన్నికలలో విజయం సాధించిన కాంగ్రెస్‌లో నూతనోత్తేజం వెల్లివిరుస్తుండగా, ఓటమిని బిఆర్ఎస్ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి.

ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాలు 2023 శాసనసభ ఎన్నికలతో పూర్తిగా మారిపోయాయి.

2018 ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్‌కు పెట్టని కోటగా అందరూ భావించారు. అలాంటి కోటలోనే ప్రజలు బిఆర్ఎస్‌పై తిరుగుబాటు చేశారనే చెప్పవచ్చు. జిల్లాలోని 12అసెంబ్లీ నియోజకవర్గాల్లో 10 నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌అభ్యర్థులే విజయం సాధించారు. కేవలం 2ని యోజకవర్గాల్లో మాత్రమే బిఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. ఓటమి ఎరుగని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్విన్‌రెడ్డి చేతిలో ఓడిపోయారు. డోర్నకల్‌లో 6సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బిఆర్ఎస్ నేత డిఎస్ రెడ్యానాయక్ సైతం ఓడిపోయారు.

మంత్రులుగా 'కొండా', సీతక్క

బిఆర్ఎస్ పార్టీ ఓడిపోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇద్దరు మహిళా ఎమ్మెల్యేలకే మంత్రి పదవులు దక్కాయి. వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా విజయం సాధించిన కొండా సురేఖ, ములుగు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచిన ధనసరి అనసూయ సీతక్కలకు మంత్రి పదవులు దక్కాయి. 'కొండా'కు అటవీ, దేవాదాయ శాఖ దక్కగా, సీతక్కకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖలు దక్కాయి. గతంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో జిల్లాకు చెందిన ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్‌లకు వుండేవి. ఆ రెండు శాఖలు సీతక్కకు దక్కడం విశేషం.

కాంగ్రెస్ ఘనవిజయం

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 10 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన అభ్యర్థులు వరంగల్ పశ్చిమలో నాయిని రాజేందర్‌రెడ్డి, వరంగల్ తూర్పులో కొండా సురేఖ, వర్ధన్నపేటలో కె.ఆర్. నాగరాజు, పాలకుర్తిలో మామిడాల యశస్వినీరెడ్డి, నర్సంపేటలో దొంతి మాధవరెడ్డి, పరకాలలో రేవూరి ప్రకాశ్‌రెడ్డి, మహబూబాబాద్‌లో డాక్టర్ భూక్యా మురళీనాయక్, డోర్నకల్‌లో డాక్టర్ రామచంద్రునాయక్, ములుగులో ధనసరి అనసూయ సీతక్క, భూపాలపల్లిలో గండ్ర సత్యనారాయణరావులు విజయం సాధించారు. ఇందులో నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్రసత్యనారాయణరావు, మామిడాల యశస్వి నీరెడ్డి, డాక్టర్ భూక్యా మురళీనాయక్, డాక్టర్ రామచంద్రు నాయక్, గండ్ర సత్యనారాయణరావులు కొత్తగా ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన డాక్టర్ రామచంద్రునాయక్ జిల్లాలో అత్యధికంగా 53 వేల భారీ మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్థి డిఎస్ రెడ్యానాయక్‌పై గెలిచారు. రామచంద్రు నాయక్‌కు విప్ పదవిని ఇచ్చారు.

ఓటమి ఎరుగని దయన్నకు పరాభవం

వర్ధన్నపేట నియోజకవర్గంలో 3 సార్లు, పాలకుర్తి నియోజకవర్గంలో 3 సార్లు వరుసగా 6 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై గత మంత్రివర్గంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేసిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి దయాకర్‌రావుకు ఓటమి తప్పలేదు. 7వ సారి ఎమ్మెల్యేగా గెలిచి స్వర్గీయ యతిరాజారావు రికార్డును సమం చేయాలని ఆశించినా, ప్రతికూల ఫలితం తప్పలేదు. అమెరికా నుండి వచ్చి కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేసిన అతి పిన్న వయస్కురాలు మామిడాల యశస్వినీరెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావును 44 వేల భారీ మెజార్టీతో ఓడించడం విశేషం. ఇదేక్రమంలో డోర్నకల్ నియోజకవర్గంలో 6 సార్లు ఎమ్మె ల్యేగా గెలిచిన డిఎస్.రెడ్యానాయక్‌పై రామచంద్రు నాయక్ 53వేల భారీమెజార్టీతో విజయం సాధంచడం గమనార్హం.

బిఆర్ఎస్‌కు ఘోర పరాభవం

బిఆర్ఎస్ అభ్యర్థులు కేవలం రెండు నియోజకవర్గాల్లో మాత్రమే విజయం సాధించారు. స్టేషన్‌ఘన్‌పూర్ నుండి కడియం శ్రీహరి, జనగామ నుండి పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాత్రమే గెలిచారు. మిగిలిన 10 నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ నేతలు ఓటమి చవిచూశారు. పరకాల, వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల్లో విజయం సాధిస్తారని భావించిన చల్లా ధర్మారెడ్డి, అరూరి రమేష్, దాస్యం వినయ్‌భాస్కర్‌లకు ఓటమి తప్పలేదు.

జిల్లాలో ఇద్దరు ఎమ్మెల్సీలే విజయం సాధించడం గమనార్హం. ఎమ్మెల్సీలుగా వున్న 'కడియం', 'పల్లా'లే ఎమ్మెల్యేలుగా గెలిచారు. ఎమ్మెల్యేలుగా గెలవడంతో వీరిద్దరూ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. బిఆర్ఎస్‌కు ఈ ఏడాది తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఎన్నికల ఫలితాలే కాదు.. ఎన్నికల కంటే ముందే ములుగు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, జడ్పీ ఛైర్మన్ కుసుమ జగదీశ్ అకాల మరణం పార్టీకి తీవ్ర లోటుగా పరిణమించింది. అంతేకాకుండా ఎన్నికల ఫలితాల అనంతరం జనగామ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, జడ్పీ ఛైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అకాల మరణం పార్టీలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.

కమ్యూనిస్టుల భూపోరాటాలతో జోష్

ఉమ్మడి వరంగల్ జిల్లాలో సిపిఐ (ఎం), సిపిఐ ఈ ఏడాది భూపోరాటాలు నిర్వహించి ప్రజల్లోకి చొచ్చుకుపోయాయి. నివేశనస్థలాలు లేని నిరుపేదలు కమ్యూనిస్టు పార్టీ జెండాల కింద భూపోరాటంలో ధైర్యంగా పాల్గొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్బంధం విధించిన జక్కలొద్ది, బెస్తం చెరువు, బంధం చెరువు, గోపాల్‌పూర్ చెరువు తదితర ప్రాంతాల్లో పేదలు ఎర్రజెండా నీడలో భూపోరాటాన్ని అత్యంత తెగువతో నిర్వహించారు. జక్కలొద్దిలో జరిగిన భూపోరాటం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. పేదలకు అండగా సిపిఐ (ఎం), సిపిఐ నేతలు వరంగల్‌కు తరలివచ్చి సంఘీభావం ప్రకటించారు.

బిజెపిలో నిరాశ, నిస్పృహలు

రాష్ట్రంలో బిఆర్ఎస్‌కు మేమే ప్రత్యామ్నాయం అని ప్రకటించి, కేంద్ర మంత్రులను రంగంలోకి దింపి ఎంత హంగామా చేసిన బిజెపికి 12 నియోజకవర్గాల్లో కేవలం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మాత్రమే రెండో స్థానం దక్కింది. వరంగల్ పశ్చిమ, మహబూబాబాద్ నియోజకవర్గాల్లో మాత్రమే ఓ మోస్తరు ఓటింగ్ వచ్చింది. మిగిలిన నియోజకవర్గాల్లో ఆశించిన ఓటింగ్ రాలేదు. దీంతో బిజెపి శ్రేణుల్లో నిరాశ, నిస్పృహలు వ్యక్తమవుతున్నాయి.

గడువులోపు పెండింగ్ ఈ చాలాన్లు చెల్లించాలి : సీపీ



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వాహనదారులు గడువులోపు పెండింగ్ ఈచాలాన్లు చెల్లించి డబ్బు ఆదా చేసుకోవాలని వరంగల్ పోలీసు కమి షనర్ అంబర్ కిశోర్‌ఝా వాహనదారులకు సూచించారు. శనివారం పోలీసు కమిషనరేట్‌లో ఈ చాలాన్ రాయితీలపై అవగాహన పెంపొందించడానికి రూపొంఇంచిన సోషల్ మీడియా ప్రచారాన్ని హన్మకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన ప్రిన్సిపల్ న్యాయమూర్తులు, జిల్లాన్యాయ సేవ విభాగం ఛైర్ పర్సన్‌లు ఎం.కృష్ణమూర్తి, రాధాదేవి, హన్మకొండ, వరంగల్ జిల్లా సీనియర్ సివిల్‌న్యాయమూర్తి, డిఎల్ఎస్ఎ కార్యదర్శులు జె.ఉపేందర్‌రావు, ఎం.సాయి కుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్‌ఝా మాట్లాడుతూ ఈ ఛలాన్ పెండింగ్‌లో వున్న వాహనదారులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ రాయితీ ప్రకటించడంతో ఈ రాయితీపై ప్రజల్లో అవగాహన తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రాయితీని వినియోగించుకోని పెద్దమొత్తంలో డబ్బు ఆదా చేసుకోవాలని కోరారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలకు 80 శాతం రాయితీ ఇవ్వడం జరిగిందని, కార్లు, భారీ వాహనాలపై 60 శాతం, ఆర్టీసిబస్సులకు 90 శాతం రాయితీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ రాయితీలను ఉపయోగించుకొని జనవరి 10వ తేదీ లోపు పెండింగ్ ఈ చాలాన్‌లను మీ సేవా కేంద్రాల్లోగాని, పేటిఎం, టిఎస్ ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు చేయొచ్చన్నారు. వాహనదారుల సౌకర్యార్థం హన్మకొండ అదాలత్‌లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎసిపి భోజరాజు, సిసిఆర్‌బి ఏసిపి కృష్ణ, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్లు సుజాత, సీతారెడ్డి, వెంకన్న, సుబేదారి ఇన్స్‌పెక్టర్ షుకుర్ పాల్గొన్నారు.

ఎన్నికల అభ్యర్థుల తుది ఖర్చుల నివేదికల పరిశీలన



జనవరి 4లోపు వివరాలు సమర్పించాలని ఆదేశం

నవతెలంగాణ-వరంగల్

అసెంబ్లీ ఎన్నికల వరంగల్ తూర్పు ,వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాలలో పోటీ చేసిన అభ్యర్థుల తు ది ఖర్చుల నివేదికలను ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్ ప్రతాప్‌సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు విడుదల తర్వాత రోజు నుంచి 30 రోజుల్లోగా అనగా జనవరి 4వ తేదీ లోగా అభ్యర్థులు తుది ఖర్చుల వివరాలను అప్పగించాలని, సమర్పించని యెడల ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 10 (ఎ) ప్ర కారం అభ్యర్థులకు తదుపరి ఎన్ని కల్లో పోటీ చేసేందుకు అనర్హులు అన్నారు.అభ్యర్థుల అకౌంట్ ఖర్చు ల రికన్సిలేషన్ నిర్వహించడం జరిగిందన్నారు.

ఈ నివేదికలను జిల్లా ఎన్నికల అధికారి ప్రావీణ్య సీతో రాష్ట్ర ఎన్నికల కార్యాలయా నికి పంపడం జరుగుతుందన్నారు. నర్సంపేట నియోజ కవర్గా నికి సంబంధించిన 15 మంది అభ్యర్థులు, వరంగల్ ఈస్ట్ నియోజకవర్గానికి సంబంధిం చి 26 మంది అభ్యర్థులు, వర్ధన్నపేట నియోజకవర్గానికి సంబంధించి 14 మంది అభ్యర్థులు మొత్తం 58 మంది అభ్యర్థులు సమర్పించారని, వరంగల్ ఈస్ట్ నియోజకవర్గానికి సంబంధించి ఇంకను ముగ్గురు అభ్యర్థులు సమర్పించాల్సి ఉందని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల వ్యయ నోడల్ అధికారి, జిల్లా సహకార అధికారి సంజీవ్ రెడ్డి, సహాయ సహకార అధికారులు మానస తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ దరఖాస్తును స్వీకరించండి : కలెక్టర్





నవతెలంగాణ-వరంగల్

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజలు అందజేసే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అధికారులను, సిబ్బందిని ఆదేశించారు.వరంగల్ జిల్లా గ్రేటర్ వరంగల్ పరిధిలోని 20వ డివిజన్ కాశిబుగ్గలో గల బీఎస్‌రావు కమ్యూనిటీ హాల్, 21 డివిజన్ లోతు కుంట లోని కమ్యూనిటీ హాల్‌లో కొనసాగుతున్న దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం కోసం దరఖాస్తుల స్వీకరణ చేపట్టడం జరుగుతున్న దని, అభయ హస్తం 6 గ్యారంటీలతో పాటుగా వివిధ సాధారణ సమస్యల పరిష్కారం కోసం వచ్చే ఫిర్యాదులను కూడా స్వీకరించి నమోదు చేసుకోవాలని, ప్రతి కేంద్రంలో దరఖాస్తుల పంపిణీలో కొరత లేకుండా చూసుకోవడంతో పాటు బ్లాక్ అండ్ వైట్ జిరాక్స్ దరఖాస్తు ద్వారా సమర్పించే వాటిని కూడా స్వీకరించాలని, దరఖాస్తులు స్వీకరించే క్రమంలో ప్రజలకు ఎదురయ్యే అనుమానాలను నివత్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మొహమ్మద్ ఫురాన్, వరంగల్ (తూర్పు)నియోజకవర్గ నోడల్ అధికారి, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, ఆర్‌డీఓ వాసుచంద్ర, జీఎం ఇండస్ట్రీస్ నరసింహమూర్తి, బయలజిస్ట్ మాధవరెడ్డి, తహశీల్దార్ ఇక్బాల్, వార్డు నోడల్ అధికారి సుష్మ, టీపీఓ బషీర్, శానిటరీ ఇన్స్పెక్టర్ ధరమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మీటర్లకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది

గీసుకొండ : విద్యుత్ మీటర్లకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని గిరిజనులకు అవగాహన కల్పించి మీటర్ల ఏర్పాటుకు అధికారులు వారికి సహకరించాలని ఆదేశించారు. మండలంలోని ఆరేపల్లి ప్రస్తుత తండాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని కలెక్టర్ పి ప్రావీణ్య సందర్శించారు, అనంతరం తండాలోని హెల్లోహిం పాఠశాలలో విద్యార్థులతో కలిసి న్యూయర్ వేడుకలు భాగంగా కేక్ కట్ చేశారు, దరఖాస్తుల ప్రక్రియ నిరంతరంగా ప్రక్రియ అని స్థానిక అధికారులు మీ దరఖాస్తులు తీసుకుంటారని తెలిపారుజ

దశ్రుతండాలోని దరఖాస్తులలో విద్యుత్ మీటర్ల నెంబర్లు లేకపోవడం ఏంటని ఏఈ ప్రశ్నించగా ఏఈ మాట్లాడుతూ ఈతండాలో ఏ ఇంటికి విద్యుత్ మీటర్లు లేవని ఎవరు తీసుకోలేదని ఆయన సమాధానం చెప్పారు.

విద్యుత్ మీటర్లు ఏర్పాటులో ప్రభుత్వమే సబ్సిడీ ఇస్తుందని గిరిజనులకు అవగాహన కల్పించే బాధ్యత మీ స్థానిక అధికారులపై ఉందని ఆమె అన్నారు, 200 యూనిట్ల కరెంటు పొందవచ్చని ఆమె అన్నారు.

ఫార్మసిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-మట్టెవాడ

వైద్య ఆరోగ్యశాఖలో ఫార్మసిస్టుల పాత్ర కీలకమైనదని, త్వరలోనే ఫార్మసిస్టులను ఫార్మసీ ఆఫీసర్లుగా మార్చుట కు వైద్య ఆరోగ్యశాఖ మంత్రితో మాట్లాడతానని తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్టు అసోసియేషన్,రాష్ట్ర కమిటీ అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కాన్ఫరెన్స్ హాల్ లో హనుమకొండ జిల్లా అధ్యక్షులు కందకట్ల శరత్ బాబుఅధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతి థిగా విచ్చేసిన రాష్ట్ర కమిటీ అధ్యక్షులు బత్తిని సుదర్శన్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఫార్మసిస్టుకు అతని సర్వీసులో కనీసం నాలుగు రకాల ప్రమోషన్లు ఇప్పించుటకు కృషి చేస్తానని, రాబోయే పిఆర్సి లో ఫార్మసిస్టులకు మంచి వేతనాలు రావడానికి మంచి రెప్రజెంటేషన్ తయారు చేస్తామని ,అన్నీ విభాగాల లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఫార్మసిస్టుల అందరిని రెగ్యులర్ చేయుటకు కృషి చేస్తాన్నారు. ఈ సమావేశంలో వి. పద్మజాదేవి, టి.సత్యం, శ్రీదేవి, జాన్సీ, సతీష్, సృజన, సుధారాణి, సరళ రాణి,రమేష్, సూరయ్య, అనిల్ కుమార్, జ్యోత్స్నదీప్తి,అంజి,స్వరూప,శ్వేత, రంగారావు, రాకేష్, సతీష్, అనిత తదితరులు పాల్గొన్నారు.

మీసేవ కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలోని మీసేవ కేంద్రాలను,ఆధార్ కేంద్రాలను ఈడియం రాజకుమార్ శనివారం తనిఖీ చేశారు. ఆధార్ కేంద్రాలు, మీసేవ కేంద్రాల్లో ఎలాంటి రుసుములు అధికంగా వసూలు చేయరాదని,నిర్ణీత రుసుములకే ప్రజలకు సేవలు అందించాలని ఈడీఎం నిర్వహికులకు సూచించారు. పౌరసేవల ఆటంకం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని ఈడియం హెచ్చరించారు.

ఐలోని మల్లన్న ఆదాయం రూ.80.17 లక్షలు

నవతెలంగాణ-ఐనవోలు



ఐనవోలు మల్లికార్జున స్వామి ఆయలంలో హుండీల ద్వారా ఆదాయం రూ.8,55,088లు వచ్చినట్లు ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు తెలిపారు. శనివారం ఆలయ ప్రాంగణంలో చేపట్టిన లెక్కింపులో 2023 సెప్టెంబర్ 30 నుండి డిసెంబర్ 30వరకు కానుకల ద్వారా రూ.8,55,088లు, టికెట్ల ద్వారా రూ.71,62,422లు మొత్తం రూ.80,17,510లు సమకూరినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ వరంగల్ డివిజనల్ పరిశీలకులు జి.సంజీవ రెడ్డి, తహశీల్దార్ విక్రమ్ కుమార్, ఎస్ఐ నవీన్ కుమార్, ఏఎస్ఐ సత్యనారాయణ, శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర సేవ సమితి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

తాళ పద్మావతి స్కూల్లో చిరుధాన్యాల చెఫ్ డే

నవతెలంగాణ-కాజీపేట



మండలంలోని సోమిడి శివారులోని తాళ్ల పద్మావతి ఒలంపియాడ్ స్కూల్ నందు చిరుధాన్యాలతో చెఫ్ డే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా తాళ్లపద్మావతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాలు ప్రాచీనకాలం నుంచి మానవ పరిణామా క్రమంలో ప్రముఖ పాత్ర పోషించాయన్నారు. ఎదిగే పిల్లలకు చిరుధాన్యాలు అందించడం వలన శారీరక ఎదుగుదల వేగంగా ఉంటుందని, విద్యార్థులకు తల్లిదండ్రులు చిరుధాన్యాలను తినిపించాలన్నారు. విద్యార్థులు 27 రకాల చిరుధాన్యాలతో 86 రకాల వంటకాలను తయారు చేశారు, ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు తాళ్ల వంశీ చైతన్య, ప్రిన్సిపాల్ వేలు, కోఆర్డినేటర్స్ అప్షన్నిస, మహేందర్ రెడ్డి భాగ్యలక్ష్మి రాకేష్ యామిని విద్యార్థులు అధ్యాపక బందం పాల్గొన్నారు.

రూ.20 లక్షల బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేటకు చెందిన ఆర్ఎంపి డాక్టర్ రాచర్ల ప్రభాకర్ భార్య సంధ్య రైలు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మరణించింది. ఎస్‌బీఐలో వ్యక్తిగత ప్రమాద బీమా పథకం కింద ఆమెకు రూ.20 లక్షలు మంజూరు క్లెయిమ్ చెక్కును శనివారం ఆమె కూతురుకు బ్రాంచ్ మేనేజర్ సిహెచ్.చక్రధర్, ఫీల్డ్ ఆఫీసర్ శ్యామ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌బీఐ ఖాతా కలిగిన ప్రతి ఒక్కరు పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ రూ.100లు నుండి రూ.1000లు బీమాప్రీమియం చెల్లిస్తే ప్రమాదవశాత్తు ఖాతాదారుడికి మరణం సంభవిస్తే రూ.100కు రూ.2 లక్షల బీమా, రూ.1000లకు రూ.20 లక్షలు బీమా అందజేయబడి కుటుంబానికి కొండంత భరోసా ఇస్తుందన్నారు. బ్యాంకు ఖాతాదారులు ఇన్సూరెన్స్ చేసుకొని కుటుంబానికి భరోసా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్యాష్ ఆఫీసర్ కిషోర్, క్యాషియర్‌లు ప్రణయ్, మనోజ్ కుమార్, ఎఫ్ఓఎస్ ఎండి.అక్బర్ పాషా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధిక చలితో వ్యక్తి మృతి

నవతెలంగాణ-శాయంపేట



భార్య మరణించడం, కుటుంబ సభ్యులు చేరదీయక పోవడంతో అనాథలా తిరుగుతూ ఇండ్లలో భిక్షాటన చేసి కడుపు నింపుకొని జీవిస్తున్న వ్యక్తి శాయంపేట ప్రయాణ ప్రాంగణంలో విపరీతమైన చలిని తట్టుకోలేక మరణించిన సంఘటన శనివారం వెలుగుచూసింది. దామెర మండల కేంద్రానికి చెందిన తూముల స్వామి (60) కి వివాహం జరగగా, పిల్లలు కలగకముందే భార్య మరణించింది. దీంతో ఏకాకైనా స్వామిని ఎవరు పట్టించుకోకపోవడంతో గత కొన్ని రోజులు అత్తగారు గ్రామమైన పెద్దకోడెపాక గ్రామంలో శివాలయం వద్ద ఉంటూ ఎవరైనా తిండి పెడితే తింటూ ఉండేవాడు. గత 20 రోజుల క్రితం శాయంపేట మండలం కేంద్రానికి చేరుకొని ప్రయాణ ప్రాంగణంలో ఉంటూ భిక్షాటన చేస్తూ ఉంటున్నాడు. ఇటీవల కాలంలో విపరీతమైన చలి ఉండడం, అతని ఆరోగ్యం క్షీణించి ఉండడంతో శనివారం తెల్లవారుజామున మరణించి ఉన్నాడు. ఈ విషయాన్ని గ్రామస్తులు స్థానిక సర్పంచ్ కందగట్ల రవికి తెలియజేయడంతో, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు పంచనామా చేసి అతని బావ కొత్తపల్లి బిక్షపతికి సమాచారం అందించగా అతనిని గుర్తించి అతని భౌతికకాయాన్ని తీసుకెళ్లి పెద్దకోడెపాకలో దహన సంస్కారాలు నిర్వహించారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కమలాపూర్

ఆరుగ్యారంటీల సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ మాధవి అన్నారు. శనివారం మండలంలోని కమలాపూర్ ఉప్పల్ ఉప్పల్‌పల్లి గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాధవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీల సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దరఖాస్తుదారులకు ఎటువంటి సందేహాలు ఉన్న అధికారులను కలిసి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. కమలాపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో ప్రత్యేకంగా 16 కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. దరఖాస్తు ఫారం నింపడంలో ప్రజలకు ఇబ్బందులు ఎదురైనచో, అక్కడ ఉన్నటువంటి అధికారుల సహకారం తీసుకొని దరఖాస్తును పూర్తి చేసి కౌంటర్లలో అందించగలరని సూచించారు. దరఖాస్తులను జనవరి 6 వరకు స్వీకరించబడునని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయ తిరుపతిరెడ్డి, అధికారులు గ్రామ పాలకవర్గం సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

బాలకార్మిక నిర్మూలనకై పాటుపడాలి

నవతెలంగాణ-ఆత్మకూర్

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు పాటు పడాలని అసోసియేట్ పీయూ మేనేజర్ అక్కల రమేష్ అన్నారు. శనివారం మండలంలోని తిరుమ లగిరిలో కస్తూర్బా విద్యాలయంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో కిషోర బాలికలకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 14 నుండి 18 ఏళ్ల లోపు పిల్లలు ప్రమాదకరమైన పనులు చేయరాదన్నారు. అదేవిధంగా క్షేత్ర సిబ్బంది పోరండ్ల భానుమతి మాట్లాడుతూ కిశోర బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించేటువంటి అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పల్నాటి రాంబాబు, బైకనీ ప్రశాంత్, ఎదుల హిమబిందు, తరాల తిరుపతి, గాయత్రి, స్వప్న బృందం పాల్గొన్నారు.

లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

అర్హులైన ప్రతి ఒక్కరు ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి రాజు అన్నారు. శనివారం ఆత్మకూరులో అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందని జనవరి 6వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. కాగా ఆత్మకూర్, నీరుకుళ్ల లో గ్రామస్తులు పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తహశీల్దార్ సురేష్ కుమార్, సర్పంచ్ అర్షం బలరాం, డిప్యూటీ తహశీల్దార్ సంగీత, ఎంపీఓ చేతన్ కుమార్ రెడ్డి, ఏఈఓ లత, పంచాయతీ కార్యదర్శి మేడ యాదగిరి, ఏవో యాదగిరి, ఏఈఓ సౌమ్య ఎస్సై ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

నవతెలంగాణ-ఐనవోలు



కొండపర్తి గ్రామంలో అభయ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ఫీల్డ్ ఆఫీసర్ మంద స్వామి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ కట్కూరి రాజమణి బెన్సన్ మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తూ ఇతర అవసరాలకు కూడా సహాయం అందిస్తున్న ఫౌండేషన్ వారికి కతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరు ఫౌండేషన్ సభ్యులను అభినందించాలన్నారు. గౌరవ అతిథులుగా అభయ ఫౌండేషన్ సభ్యులు వై. శ్రీలత కే. శ్రీలత వి. సవిత ఫీల్డ్ ఆఫీసర్ బైరపాక సురేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు బొక్కల నారాయణ, కట్కూరి మాణిక్యం, కట్కూరి సుగుణ,కట్కూరి విజయ, మాదాసి అన్నమ్మ, మాదాసి సమ్మక్క, అల్లం దాసు, విమల, ఇల్లందుల ఎల్లమ్మ, బొజ్జ సారమ్మ, మాదాసి ఐలమ్మలు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు ఉపాధి చూపించి పెన్షన్ ఇవ్వాలి

- సీఐటీయూ తెలంగాణ పబ్లిక్, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ రంగం జిల్లా కార్యదర్శి బొల్లారం సంపత్



నవతెలంగాణ-సుబేదారి

మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులకు ఉపాధి చూపించి పెన్షన్ ఇవ్వాలి , వారి సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు తెలంగాణ పబ్లిక్, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ రంగం జిల్లా కార్యదర్శి బొల్లారం సంపత్ కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న రవాణా రంగ కార్మికులు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం పేరుతో రవాన రంగ కార్మికులు రోడ్డున పడ్డారని వారికి ప్రత్యాయమా మార్గాలు చూపాలని హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఆటో కార్మికులు శనివారం కలెక్టర్ మహేందర్ జీ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు ఏ ఐ ఆర్ టీ డబ్ల్యు ఎఫ్ జిల్లా అధ్యక్షులు గాదె ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవాణా రంగంపై 50 లక్షల మంది రవాణా రంగ కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారు. వీరి యొక్క సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకొని వారికి ఉపాధి చూపించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉచితబస్సు ప్రయాణం పేరుతో మహాలక్ష్మి పథకం ప్రారంభించడం వల్ల రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆయన అన్నారు. రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామాయ మార్గాలు చూపించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రమాదం జరిగినప్పుడు 10 లక్షల రూపాయలు ఇవ్వాలని,వేల రూపాయలు ఫైనాన్స్ లు తీసుకొచ్చి వివిధ రకాల వాహనాలు తీసుకొచ్చిన కార్మికులు వాటిని నడపలేక ఆటో ఫైనాన్స్ కట్టలేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం వల్ల కార్మికుల రోడ్డు పాలవుతున్నారని అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అందులో భాగంగా 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 12000 రూపాయలు చెల్లిస్తామని ఎన్నికల సందర్భంగా మాట ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఆ పథకాన్ని అమలు చేయకుండా కార్మికుల పొట్ట గొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ యూనియన్లతో చర్చలు జరిపి సమస్యకు ముగింపు పలకాలని రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి బొల్లారం సంపత్ , గడ్డమీది దేవేందర్, ఇమిడి సుధాకర్, గోపరాజు యాకయ్య, జన్ను రవి, పోషన్న, సాంబరాజు, రాజు, శ్రీను, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

వెట్టిచాకిరి నుండి బాల్యాన్ని రక్షించుకుందాం : అదనపు డీసీపీ

నవతెలంగాణ-హన్మకొండ



అన్ని ప్రభుత్వ విభాగాలతో పాటు స్వచ్ఛంధ సంస్థలు సమన్వయంతో పని చేసి వెట్టిచాకిరీ నుండి చిన్నారులను రక్షించి వారి బాల్యాన్ని కాపాడుకుందామని వరంగల్ పోలీస్ కమిషనరేట్ అదనపు డిసిపి రాగ్యానాయక్ అధికారులకు పిలుపు నిచ్చారు. వచ్చే జనవరి మొదటి తారీఖు నుండి ప్రారంభమైన ఆపరేషన్ స్మైల్ పదవ విడతలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు హన్మకొండ, వరంగల్, జనగాం జిల్లాలకు చెందిన చైల్డ్ వెల్ఫేర్, చైల్డ్ ప్రొటక్షన్, చైల్డ్‌లైన్, రెవెన్యూ, విద్యా, వైద్య, లేబర్, పరిశ్రమలు, ఎన్జీవో విభాగాలకు అధికారులతో పాటు ఇంచార్జ్ పోలీస్ అధికారులతో పరిపాలన అదనపు డిసిపి శనివారం పోలీస్ కమినషనరేట్ లో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు డిసిపి మాట్లాడుతూ తప్పిపోయిన, వదిలేయబడిన, రోడ్డుపై భిక్షాటన చేస్తున్న, బాల కార్మికులుగా పనిచేస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి అప్పగించడం లేదా పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. ఎక్కడైనా బాలకార్మికులను గుర్తిస్తే వరంగల్ పోలీస్ కమిషనరేట్ వాట్సప్ నంబర్ 100 కు సమాచారాన్ని అందించే విధంగా ప్రజల్లో అవగాహన పెంచాలని, ఇకపై రానున్న రోజుల్లో బాలకార్మికుల నిర్మూలకై ప్రతి నెల ఒక కార్యక్రమాన్ని నిర్వహించబడేందుకుగాను ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అదనపు డిసిపి అధికారులకు సూచించారు.

ముఖ్యంగా ప్రతినెల ఒకోక్క రంగాన్ని ఎంచుకోని ఆయా రంగాల్లో పనిచేసే బాలకార్మికులను గుర్తించి వారిని వెట్టిచాకిరి నుండి విముక్తి కలిగించాలని, ముఖ్యంగా చిన్నారులతో వెట్టిచాకిరి చేయించుకోవడం చట్యరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అదనపు డిసిపి ప్రజలకు సూచించారు. అనంతరం అధికారులందరు చిన్నారులను వెట్టిచాకిరీ నుండి విముక్తి పై అవగాహన కల్పిస్తూ రూపొందించిన గోడ ప్రతులను అవిష్కరించారు.

ఈ సమావేశంలో ఏహెచ్‌యూ ఇన్‌స్పెక్టర్ వెంకట్రాం, డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, చైల్డ్ వెల్ఫేర్ ప్రతినిధులు అనిల్ చందర్, వసుధ, ఉప్పలయ్య, డాక్టర్ మదన్ మోహన్, ఎస్.ఐలు ఫసీయుద్దీన్, మల్లేష్, ఏఎస్ఐ భాగ్యలక్ష్మీ, హెడ్ కానిస్టేబుల్ సమీయుద్దీన్, కానిస్టేబుల్ శ్రీనివాస్‌తో పాటు చైల్డ్ లైన్, డబ్యూసిడి, విద్య, ఆరోగ్య, పోలీస్ చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల అమలు కాంగ్రెస్ లక్ష్యం : సింగపురం ఇందిర

ననవతెలంగాణ-వేలేరు



మండల కేంద్రము వేలేరు, పీచర గ్రామాలలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఆయా గ్రామాలను టిపిసీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి సింగపురం ఇందిర సందర్శించారు. ఈ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజు తెలంగాణలో 6 గ్యారంటీల అమలు ప్రారంభించిందని తెలిపారు. ఇది శుభ పరిణామమని అర్హత కలిగిన ప్రజలందరికీ ఈ ఆరు గ్యారెంటీలు అమలయ్యే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని పేదల అభ్యున్నతికి కృషి చేసే కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే వాటి అమలుకు ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేది కాంగ్రెస్ పార్టీ అని, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. అర్హులైన ప్రజలందరు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీచర ఎంపిటిసి జల్తారు సంపత్ యాదవ్, యువజన విభాగం అధ్యక్షులు, వేలేరు ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్, వార్డ్ మెంబర్ అత్తన రాజేందర్, కాంగ్రెస్ పార్టీ వేలేరు మండల అధ్యక్షులు కత్తి సంపత్, కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వేలేరు గ్రామ శాఖ అధ్యక్షులు జుర్రు సంపత్, సీనియర్ నాయకులు మురావత్ లక్ష్మణ్ నాయక్, ఉమ్మడి ధర్మసాగర్ మండల మాజీ జెడ్పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు, వేలేరు మాజీ ఎంపిటిసి కూరపాటి రమేష్, జోడుముంతల సంపత్, రాష్ట్ర, జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

యూరియా ద్రావణంతాగి ఎద్దులు మృతి

నవతెలంగాణ-దామెర

యూరియా ద్రావణం తాగి రెండు ఎద్దులు మరణించిన సంఘటన దామెర మండలంలో చోటుచేసుకుంది. దామెర మండలము దమ్మన్నపేట గ్రామానికి చెందిన తిగుళ్ల రాజం అనే రైతు ఎద్దులను మేపడానికి తీసుకువెళ్లిన సందర్భంలో ఆ నీటిని తాగడంతో మరణించినట్లు తెలిపారు. రైతు ఇంట్లో కన్నీరు పరవంతము అవుతున్నారు. వాటి విలువ లక్ష రూపాయలు ఉంటుందని ప్రభుత్వము తమను ఆదుకోవాలని ఆయన వేడుకున్నారు.

సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకం

నవతెలంగాణ-హసన్‌పర్తి



మెరుగైన సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకమని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ అన్నారు. మండంలోని భీమారం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకై డాక్టర్ పరికిపండ్ల అశోక్ నేతత్వంలో రాష్ట్రవ్యాప్త మూడు నెలల ప్రేరణ ప్రారంభ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్య మానవాళికి విజ్ఞానంతో పాటు సంపూర్ణ వికాసాన్ని ప్రసాదిస్తుందన్నారు. విద్యార్థులలో నిక్షిప్తమైన అసాధారణ ప్రతిభను వెలికి తీస్తున్న "ప్రేరణ" కార్యక్రమం విద్యార్థులకు గొప్ప అవకాశమని దీనిని విద్యార్థులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా ప్రేరణ సదస్సులు సైకాలజిస్ట్ల సంఘం సహకారంతో నిర్వహించనున్నామని, విద్యార్థులు, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సద్వినియోగపరచుకోవాలని కోరారు. వివరాలకు ఫోన్ నెంబర్ 9989310141 లలో సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో మురళీధర్ రావు, కుమారస్వామి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ స్వప్న, రజిత, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

31న స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ : సీఐ

నవతెలంగాణ-హసన్‌పర్తి

వరంగల్ నగర పోలీసు కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝా ఆదేశా ల మేరకు హసన్‌పర్తి పోలీసు స్టేష న్ పరిధిలో డిసెంబర్ 31న స్పెషల్ డ్రంక్‌అండ్‌డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా డిసెంబర్ 31న రాత్రి రోడ్డులపై కేక్‌లు కట్ చేయకూడదన్నారు. బహిరంగ ప్రదేశాలలో మ ద్యం సేవించరాదన్నారు. రోడ్డులకు అడ్డంగా పెట్టి సెలబ్రేషన్స్ నిర్వహించ కూడదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకూ డదన్నారు. మైనర్లు వాహనాలు నడపకూడదన్నారు. ఎక్కువ శబ్దం వచ్చే విధం గా సైలెన్సర్లు పెట్టి వాహనాలు నడపకూడదన్నారు. అతివేగంగా అజాగ్రత్తగా వాహనాలు నడపకూడబదన్నారు. అతివేగంగా వాహనాలు నడిపి ప్రమాదా లకు గురికావద్దని, కుటుంబాలకు బాధ మిగల్చకూడదన్నారు. ప్రజలు శాంతి యుతంగా ఇంటిలోనే కొత్త సంవత్సర వేడుకలు నిర్వహించుకొని పోలీసులకు సహకరించాలన్నారు. నేరస్తుల మీద నిఘా పెంచి నేరాల నివారణకు సత్వర చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎంతటి వారైనా ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవనిఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి హెచ్చరించారు.

గ్యారెంటీ పథకాలను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆరుగ్యారెంటీ పథకాలను పేదప్రజలం దరూ వినియోగించుకో వాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటో త్ శ్రీనివాస్ నాయక్ కోరారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయా గ్రామసభలలో పాల్గొని మా ట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6గ్యారెంటీ పథకాలను లబ్దిదారులు విని యోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కొంకపాక ఉప సర్పంచ్ రంగు రంజిత్ కుమా ర్ గౌడ్, పాషా, ముదురుకోళ్ల రమేష్, దుర్గేష్, వసంతరావు, కత్తుల వెంకటేశ్వర్లు, బండెల వెంకన్న, ఐలయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

కీడలతో మానసిక ఉల్లాసం

నవతెలరాణ-కాజీపేట



క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని వర్ధన్నపేట నియోజ కవర్గ శాసన సభ్యులు కేఆర్ నాగరాజు అన్నారు. కాజీపేట మం డలం 45వ డివిజన్ పరిధిలోని కడిపికొండ గ్రామంలోని యువ తరం యూత్ ఆధ్వర్యంలో నిర్వ హించిన క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమాన్ని శని వారం నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కె.ఆర్ నాగ రాజు హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, శారీరక దఢత్వానికి క్రీడలు ఎంత అవసరమన్నారు, ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రతి ఒక్కరు క్రీడల్లో రాణిం చాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తొట్ల రాజు యాదవ్, వెంకటరమణ గౌడ్, కట్కూరి రమేష్, ఆకారపు శివాజీ, బస్కే ప్రణయ్, బస్కే రవి, బస్కే ప్రణయ్, రాము, వినయ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల నిరసన



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ మహాన గరములో పనిచేస్తున్న మున్సి పల్ పారిశుధ్య కార్మికులకు చీపిర్లు, చలికోట్లు, గ్లౌజులు, చెప్పులు, నూ నెలు, సుబ్బులు, గడ్డపారలు, పారలు వెంటనే అందచేయాలని డిమాండ్ చేస్తూ, సిఐటియు, టి ఎమ్మార్పీఎస్ మున్సిపల్ యూనియన్ ల ఆధ్వర్యంలో హనుమకొండలోని 55, 56 మున్సిపల్ డివిజన్లలో మున్సిపల్ వార్డ్ ఆఫీసుల ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వేల్పుల ధర్మరాజు జేఏసీ నాయకులు, టి.ఉప్పలయ్య, ఈ సందర్భంగా మాట్లా డుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు అక్టోబర్ నెలలో జీడబ్ల్యుఎంసీ కమిషనర్‌ని కలిసి చీపిర్లు, చెప్పులు, యూనిఫామ్ లు, గడ్డపారలు, పారలు రక్షణ పరికరాలు వెంటనే ఇవ్వాలని, మెమోరండం ఇచ్చారు. మూడు నెలలు గడిచి పోయినప్పటికీ ఇంత వరకు తెప్పిం చకపోవడం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమేనని విమర్శించారు. వెంటనే ఇప్ప టికైనా తెప్పించని ఎడల ఈ రెండు సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాల యాన్ని స్తంభింప చేయాల్సి వస్తుందన్నారు. కార్యక్రమాల్లో రఘు, గురుపట్ల మహేష్‌లు పాల్గొన్నారు.

వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతా వరణంలో జరుపుకోవాలని శాయంపేట సర్కిల్ సిఐ మల్లేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో అయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 31న రాత్రి 12:30 వరకు వేడుకలకు అనుమ తి ఉందన్నారు. యువకులు మద్యం సేవించి, రోడ్లపై వేడుకలను నిర్వహించుకో వద్దని సూచించారు. మద్యంమత్తులో ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తూ ప్రమాదా లబారిన పడవద్దని హెచ్చరించారు. మండల పరిధిలోని గ్రామాల్లో 4 పోలీస్ టీం బృందాల ద్వారా డ్రంక్ అండ్‌డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.

రెయిన్ బో యూత్ క్యాలండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామంలో పలు స్వచ్ఛంద కార్యక్రమాల్లో ముందుండే రెయిన్ బో యూత్ అసోసియేషన్ వారి నూతన సంవత్సరం-2024 క్యాలెండర్‌ను స్థానిక ఎస్సై దూదిమెట్ల నరేష్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోనే కాకుండా మండల వ్యాప్తంగా స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తున్న యూత్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు అంకం రాజు, రవీందర్ గౌడ్, రాజు గౌడ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా పాలన కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కొన్నె గ్రామంలో ప్రజా పాలనలో తీసుకుంటున్న ఆర్జీలను శనివారం మండలాభివృద్ధి అధికారి రఘురామకృష్ణ పరిశీలించారు. ఆర్జీలను ఇబ్బందులు కలగకుండా తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తాము ప్రభుత్వం నుండి తీసుకోబోయే పథకాలను మాత్రమే ఆర్జీ పత్రంలో నమోదు చేయాలని సర్పంచ్ వెంకట్ గౌడ్ లబ్ధిదారులకు తెలిపారు.



అధికారులు టార్గెట్ పూర్తి చేయాలి

- పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ఆదేశం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మిల్లర్లు వానాకాలం, యాసింగి 2022, 2023 సీజన్లలో వారికి కేటాయించిన టార్గెట్‌ను పూర్తి చేసేందుకు జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన హైదరాబాద్లోని డాక్టర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో సిఎంఆర్ వానాకాలం యాసింగిపై ప్రధాన కార్యదర్శి, కమిషనర్ డిఎస్ చౌహాన్లతో కలిసి ఆయన వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వానా కాలం, యాసింగి సీజన్లో మిల్లర్లకు కేటాయించిన రోజువారి లక్షయాలను మెల్లింగ్ కెపాసిటీ ప్రకారం డైలీ టార్గెట్ పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య సంబంధిత అధికారులతో సీఎంఆర్ పై సమీక్ష నిర్వహించారు. మంత్రి సూచనల మేరకు జిల్లాలో ఎలాంటి జాప్యం లేకుండా సీఎంఆర్ డెలివరీ టార్గెట్ పూర్తి చేసేందుకువెంటనే చర్యలు తీసుకోవాలని, లక్ష్యాలు పూర్తి చేసేందుకు సంబంధిత మిల్లులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేశ్ కుమార్, సుహాసిని, డీసీఎస్ఓ రోజా రాణి, డిఎం సివిల్ సప్లై టిఎస్ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు క్రీడా లక్ష్యాలను చేరుకోవాలి

- డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్

నవతెలంగాణ-మరిపెడ

విద్యార్థులు క్రీడా లక్ష్యాలను చేరుకోవాలని డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రు నాయక్ విద్యార్థులకు సూచించారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలోని సెయింట్ అగస్టీన్స్ పాఠశాలలో నిర్వహించిన వార్షిక క్రీడోత్సవాల ముగింపు సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌కు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే లక్ష్యం ఎంచుకొని అనుకున్న లక్ష్యాలను సాధించాలని, వివిధ క్రీడాంశంలలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. 2023-24 విద్యా సంవత్సరంలో మహబూబాబాద్ జిల్లా స్థాయి పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులలో అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులకు పదివేలయ రూపాయలు, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులకు ఐదువేల రూపాయలు ప్రకటించారు. తాను విద్యార్థిగా ఉన్న దశలో మెడికల్ విభాగానికి లీడర్‌గా పనిచేశానని గుర్తు చేసుకున్నారు. డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ సెయింట్ అగస్టీన్స్ పాఠశాల ఉత్తమమని పేర్కొన్నారు. అనంతరం వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, పట్టణాధ్యక్షులు తాజుద్దీన్ జిల్లా నాయకులు అప్సర్, గూగులోత్ రవి నాయక్, అక్కినపల్లి వెంకట సాయి, పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ దీన, పిఈటి మల్లేష్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

- ఎస్సై దూదిమెట్ల నరేష్



నవతెలంగాణ-తరిగొప్పుల

నూతన సంవత్సర వేడుకలు మండల ప్రజలు ప్రశాంత వాతావరణంలోజరుపుకోవాలని, పిల్లలు, యువత, పెద్దలు ఉత్సాహంగా కొత్త సంవత్సర వేడుకలు జరుపుకోవాలనీ స్థానిక ఎస్సై దూదిమెట్ల నరేష్ శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రోడ్లపై నిర్లక్ష్యంగా అధిక వేగంతో, పెద్ద శబ్దాలు చేస్తూ వాహనాలు నడుపుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా వ్యవహరించరాదని, 31 సాయంత్రం నుంచే డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని, మైనర్లకు వాహనాలు ఇచ్చే వాహన యజమానులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలన్నారు.

కార్యకర్తలు అధైర్య పడొద్దు : మాజీ మంత్రి

నవతెలంగాణ-పాలకుర్తి

అధికారం పోయినంత మాత్రాన కార్యకర్తలు ఎవరు అధైర్యపడద్దని, కార్యకర్తలకు, ప్రజలకు అండగా అందుబాటులో ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీ మంత్రి దయాకర్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన గ్రామసభల్లో బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలను సమీకరించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేలా కృషి చేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని, సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలన్నారు. అక్కడక్కడ ప్రజా పాలన గ్రామసభల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వేదికలపై కూర్చున్నట్లు సమాచారం ఉందని, అలాంటి వాటిని కార్యకర్తలు ఐక్యంగా నిలబడి ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ప్రోటోకాల్‌ను విస్మరిస్తే అధికారులను ప్రశ్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండలాధ్యక్షుడు పసునూరి నవీన్, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముస్కు రాంబాబు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరను కలిసిన నెల్లుట్ల కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-లింగాలఘనపురం



స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిరాని ప్రజా పాలనా కార్యక్రమం కళ్లెం గ్రామంలో వచ్చిన సందర్భంగా నెల్లుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్సింగ రమేష్, ఎనగందుల భాస్కర్‌లు మర్యాద పూర్వకంగా కలిసారు. వీరితోపాటు నాయకులు నాగరాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ విరాళాలు స్వాహా

- మరమ్మతుల పేరుతో 17 లక్షల విరాళాలు మాయం
- ముందుకు సాగని ఆలయ నిర్మాణ పనులు
- గిరిజనులను మోసం చేసిన ఆలయ నిర్మాణ కమిటీ
- వివరాలు ప్రకటించాలని గిరిజన నాయకుల డిమాండ్

నవతెలంగాణ-పాలకుర్తి



సద్గురు సేవాలాల్ మహరాజ్ ఆలయ నిర్మాణం పేరుతో వసూలైన విరాళాలు స్వాహా అయ్యాయని గిరిజన నాయకులు ఆరోపిస్తున్నారు. ఆలయ నిర్మాణం కోసం వసూలు చేసిన 17 లక్షల విరాళాలు మచ్చుకు కనబడుట లేదని గిరిజన నాయకులు మండిపడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ జయంతి వేడుకలను ఫిబ్రవరి 15న ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు శ్రీకారం చుట్టడంతో రాష్ట్రంలో ప్రతీ నియోజకవర్గ స్థాయిలో సేవాలాల్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. పాలకుర్తి నియోజకవర్గంలో నిర్వహించిన సేవాలాల్ జయంతి వేడుకలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొనడంతో పాలకుర్తి నియోజకవర్గంలో సుమారు 60 వేల పైగా గిరిజనులు ఉండటంతో పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో సేవాలాల్ ఆలయాన్ని నిర్మించేందుకు స్థలాన్ని కేటాయించాలని సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ కోరింది. స్పందించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి స్థలాన్ని కేటాయించేందుకు ఆదేశాలు జారీ చేయడంతో పాలకుర్తిలో గల కూసిగుట్ట సమీపంలో సబ్‌స్టేషన్ ఎదురుగా 20 గుంటల భూమిని రెవెన్యూ అధికారులు కేటాయించారు. సేవాలాల్ ఆలయాన్ని, భవనాన్ని నిర్మాణం చేసేందుకు జయంతి ఉత్సవ కమిటీతో పాటు సేవాలాల్ ఆలయ నిర్మాణానికి నిర్మాణ కమిటీని నియోజకవర్గస్థాయిలో ఏర్పాటు చేశారు. ఆలయ నిర్మాణ కమిటీకి ప్రభుత్వ వైద్యాధికారి రవి రాథోడ్‌ను అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. 2022 డిసెంబర్‌లో ఆలయ నిర్మాణం కోసం విరాళాలు సేకరించేందుకు నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లోని ప్రతి తండాలో ప్రతీ ఇంటికి వెళ్లి ఆలయ నిర్మాణ కమిటీ విరాళాలను సేకరించడంతోపాటు గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకుల వద్ద సేకరించిన విరాళాలు సుమారు 17 లక్షలు వసూలయ్యాయని గిరిజన నాయకులు తెలుపుతున్నారు. మరమ్మత్తుల పేరుతో వసూలైన విరాళాలను వృథాగా ఖర్చు పెట్టారని విమర్శలు ఉన్నాయి. నేటికీ ఆలయ అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని చర్చ జరుగుతుంది. ఆలయ నిర్మాణం పేరుతో నియోజకవర్గంలోని ప్రతీ గిరిజనున్ని మోసం చేసి విరాళాలు సేకరించారని విమర్శలు ఉన్నాయి. మరమ్మతులకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చినప్పటికీ వసూలైన విరాళాలను ఖర్చు పెట్టామని నిర్వాహకులు, నిర్మాణ కమిటీ బాధ్యులు గిరిజనులను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శిస్తున్నారు. సేవాలాల్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వమే నిర్వహిస్తున్నప్పటికీ హంగులు ఆర్భాటాల పేరుతో లక్షల రూపాయలను వృథా చేసి కొల్లగొట్టారనే ఆరోపణలు ఉన్నాయి. పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అతీతంగా ఆలయ నిర్మాణ కమిటీని ఏర్పాటు చేయాల్సి ఉండగా కేవలం బీఆర్ఎస్ పార్టీకి కొమ్ముకాసే నాయకులతో కమిటీని ఏర్పాటు చేసి ఇష్టారాజ్యంగా వ్యవహరించి గిరిజనుల మనోభావాలను దెబ్బతీశారన్నారు. ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షునిగా ప్రభుత్వ వైద్య వృత్తిలో ఉన్న అధికారి సైతం బీఆర్ఎస్‌కు వెన్నంటి ఉన్నాడనే విమర్శలు ఉన్నాయి. విరాళాల వివరాలను బహిరంగంగా ప్రకటించాలని గిరిజన నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఆలయ నిర్మాణం కోసం తీసుకువచ్చిన ఇసుకను సైతం ఆలయ నిర్మాణ కమిటీ అండదండలతో తీసుకువెళ్లారని గిరిజనులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టి ఏడాది గడుస్తున్నప్పటికీ, నిర్మాణంలో ఏలాంటి పురోగతి కనబడుటలేదు. సేకరించిన విరాళాలపై గిరిజనులు ఎలా స్పందిస్తారో..? వేచి చూడాల్సిందే..?!

ప్రజాపాలనతో సమస్యల పరిష్కారం

- కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య

నవతెలంగాణ-పాలకుర్తి





తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామ సభలతోనే సమస్యలు పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు ఆధ్వర్యంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభను శనివారం జిల్లా అదనపు కలెక్టర్ పర్మర్ పింకేష్ కుమార్‌తో కలిసి ప్రజాపాలన గ్రామసభను సందర్శించి పరిశీలించారు. గ్రామ సభలో అధికారులు ప్రజల నుండి స్వీకరిస్తున్న దరఖాస్తుల సరళిని పరిశీలించారు. దరఖాస్తుదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాలకి ప్రజాపాలన అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తుందని తెలిపారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడంతో పాటు 5 గ్యారెంటీ అమలు కోసం ప్రజా పాలన సభలు నిర్వహిస్తుందన్నారు. గ్రామాల్లోనే పాలన నిర్వహించాలనే దృఢ సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన గ్రామసభలకు శ్రీకారం చుట్టారన్నారు. దరఖాస్తు ఫారాల ద్వారా ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజా పాలనలో అభయహస్తంతో పాటు చేయూత, గృహలక్ష్మి, మహాలక్ష్మి పథకాలకు దరఖాస్తులు సమర్పించాలని, నూతనంగా పెన్షన్ పొందే వారితో పాటు రేషన్ కార్డు పొందేవారు మరొక దరఖాస్తు రాతపూర్వకంగా అందజేయాలని సూచించారు. ప్రజా పాలనలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా పాలన గ్రామసభలు 2024 జనవరి 6 వరకు నిర్వహిస్తామని, ప్రజలు ఆందోళన చెందరాదని, ప్రజా పాలన గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకొని అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, డిఆర్‌డిఓ పిడి మొగులప్ప, తహసిల్దార్ తీరందాస్ వెంకటేశం, ఉపసర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు తరాల చంద్రబాబు, పంచాయతీ కార్యదర్శి వెంకటాచారి, ఎంపీటీసీలు ఎడవెల్లి పురుషోత్తం, కమ్మగాని పుష్పలీల నాగన్న గౌడ్‌లతో పాటు వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

కొమ్మూరికే కేటాయించాలి





నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

భువనగిరి లోక్‌సభ స్థానం నుండి మాజీ శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డికి పోటీ చేసే అవకాశం అధిష్టానం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పలువురు పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ స్థానికుడైన కొమ్మూరి ప్రతాపరెడ్డికే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కొమ్మూరు ప్రతాప్ రెడ్డి ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, కార్యకర్తల అభివృద్ధి కోసం పాల్పడుతున్నారని అందుబాటులో ఉన్న నాయకులు అని చెప్పారు. భువనగిరి లోక్‌సభ స్థానం నుండి ప్రతిసారి నల్లగొండ జిల్లా వారికి ప్రధాని ఇస్తున్నారని, ఈసారి భువనగిరి పార్లమెంటు స్థానం నుండి ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ప్రతాపరెడ్డి అవకాశం కల్పించాలని అధిష్టానాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంరి శ్రీనివాస్ రెడ్డి, పిఎస్ సి ఎస్ డైరె7క్టర్ వంగాల మల్లారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

తరిగొప్పుల : గత అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన కొమ్మూరి ప్రతాపరెడ్డికి రానున్న పార్లమెంట్ ఎంపీ ఎలక్షన్లో ఎంపీ టికెట్ కేటాయించాలనీ, అత్యధిక మెజార్టీతో ఎంపీగా గెలిపిస్తామని మండల కాంగ్రెస్ నాయకులు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధిష్టానాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వగలబోయిన యాదగిరి, లూకా, వీరన్న, సృజన్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు శనివారం సీఎం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. 2024 జనవరి 3న పాలకుర్తి నియోజకవర్గంలోని మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం గుర్తూరులో నిర్వహించే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు కోసం భూమి పూజ కార్యక్రమానికి హాజరు కావాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరామని ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాండ్ల తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.



మండలంలో దివ్యాంగ పిల్లల సర్వే

నవతెలంగాణ-జఫర్‌గడ్

దివ్యాంగుల పిల్లల గుర్తింపు సర్వేలో భాగంగ శనివారం మండలంలోని సాగరం, తిమ్మంపేట, రేగడి తండా, జఫర్‌గడ్ గ్రామాలలో దివ్యాంగా చిన్నారులను గుర్తించడం జరిగింది. సాగరం గ్రామంలో బాషణం వైకల్యం, శారీరక వైకల్యం గల ఇద్దరు 5 సంవత్సరాలలోపు పిల్లలను, ఎల్‌డి అనగా చదువులో సమ స్యలు ఎదుర్కొంటున్న పిల్లలను ఎంపీపీఎస్ తిమ్మంపేట పాఠశాలలో ఒకరు,ఆదర్శ పాఠశాలో ఐదుగురు, బాషణం వైకల్యం గల విద్యార్థిని ప్రాథమిక పాఠశాల రేగడి తండా పాఠశాలో ఒకరిని గుర్తించారు. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా సహిత, విద్యా కో ఆర్డినటర్ బి.నరసింహా రావు, మండల నోడల్ ఆఫీసర్ ఎండి ఎండి. పర్వేజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా శోభాయాత్ర

నవతెలంగాణ-జఫర్‌గడ్



అయోధ్య రామతీర్థ ట్రస్టు నుండి పంపిణీ కాబడిన పూజాక్షితలనుపలువురు భక్తులు శనివారం జఫర్‌గడ్ మండల కేంద్రానికి తీసుకవచ్చిశోభాయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.అయోధ్యలో జనవరి నెలలో రామమందిరం ప్రారంభం కానున్నది. ఈ సందర్భంగా రామతీర్థ ట్రస్టు వారు గ్రామ గ్రామానికీపూజాక్షితలు పంపిణీ చేయాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా జఫర్‌గడ్‌కు చెందిన రేవూరి రమేష్, అంచూరి యుగంధర్, రేవూరి రమేష్, గందె సోమన్న, బోనగిరి శ్రవణ్ కుమార్, అంచూరి శ్రీరాములు, దొడ్డ రమేష్ తదితర భక్తులు పలువురు స్టేషన్‌ఘన్‌పూర్ రంగనాథ స్వామి ఆలయం నుండి ఊరేగింపుగా జఫర్‌గడ్‌కు తీసుకవచ్చారు. అక్షితలకలశాలను తలపై పెట్టుకొని భక్తిశ్రద్ధల మధ్యన గ్రామంలో పురవీధుల గుండాశోభాయాత్రను నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున ఈ యాత్రకు కోలాటాల నడుమ జై శ్రీరాం అంటూ స్వాగతం పలికారు. అనంతరం ఈ అక్షితలను రామాలయంలో భద్రపరిచారు. జనవరి ఒకటవ తేదీ నుండి ఈ అక్షితలను ఇంటింటికి పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి అశోక్, బెలిదె పూర్ణచందర్, బజ్జూరి చలమయ్య, దాంశెట్టి సోమన్న, దొడ్డ రాజ్ కుమార్, బెలిదె హరిశంకర్, కౌడ నాగరాజు, బజ్జూరి ధర్మయ్య, అంచూరి కమల మాధవి, శ్రావ్య, అనిత, సమత, సరోజన తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన సెక్టోరియా అధికారి

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండలంలోని తిమ్మంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, ప్రాథమిక పాఠశాలనుజిల్లా సెక్టోరియల్ అధికారి బీ.నర్సింహారా ఆకస్మికంగా సందర్శించారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో మొదటి బోర్డు పరీక్షను ఎదుర్కొంటున్న మీరు ఈ సవాల్ ను ధైర్యంగా స్వీకరించి ఎదుర్కోవాలని.ఉత్తమ జీపీఏ సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకురావాలన్నారు. పాఠశాలలో ఉన్న సిడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థుల గురించి ఆరా తీసి వారి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నిర్వహించే అన్ని రికార్డులను మధ్యాహ్నభోజనం ఏజెన్సీ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఇనుగాల ఇంద్రసేనా రెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎమ్ లిల్లీ మేరీ,ఉపాధ్యాయులు మంగు జయ ప్రకాశ్, కవిత,శ్రీనివాస్ రావు,సునీత, దేవి, చెన్నపురెడ్డి, జహీరుద్దీన్ పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో అధికారులు

- ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ



ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు అందుబాటులో ఉన్నారని కలెక్టర్ శివలింగయ్య అన్నారు. శనివారం జనగామ పట్టణంలోని మూడో వాడు బాలాజీ నగర్‌లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్నిఅదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్‌తో కలిసి కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మూడువ రోజు ప్రజాపాలన కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ప్రజలకు కావలసిన అన్ని వసతులు, త్రాగునీరు, హెల్ప్ డెస్కులు, క్యూలైన్ భారీకేడ్లు, కుర్చీలు, టెంట్లు సమకూర్చినట్లు తెలిపారు. చివరి దరఖాస్తు తీసుకునే వరకు కేంద్రాలలో సిబ్బంది ఉంటారని, కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రతిరోజు ఉదయం, సాయంత్రం సమీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

మంచినీటి సమస్య తలెత్తకుండా చూస్తాం

- **మున్సిపల్ కమిషనర్ పి.సరస్వతి**

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు మున్సిపల్ పరిధిలోని 16 వార్డుల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా చూస్తామని మున్సిపల్ కమిషనర్ పీ సరస్వతి అన్నారు. శనివారం మెడికేర్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న పైప్లైన్ 300 హండ్రెడ్ డయా పీవీ సి పైప్ లైన్ డామేజ్ జరగడం వల్ల తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిందన్నారు. త్వరితగతిన పనులు ప్రారంభించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. త్వరితగతన పనులను పూర్తి చేసి ప్రజలకు తాగునీరు అందించాలని అన్నారు.రానున్న ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని తొర్రూర్ పట్టణ ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, మేనేజర్ కట్ట స్వామి, మహేందర్, నరసయ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాపాలనలో ప్రజలకు సహాయపడాలి

- **డీఆర్డీఏ పీడీ సన్యాసయ్య**

నవతెలంగాణ-మరిపెడ



అభయ హస్తం ఆరు గ్యారంటీల పథకం అమలు కోసం చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో ప్రజలకు ఉన్నా అపోహాలను తొలగించి, వారి దరఖాస్తుల్లో తప్పులు రాయకుండా సహాయ పడాలని డిఆర్డిఏ, పిడి సన్యాసయ్య వివిధ శాఖలకు చెందిన సిబ్బందికి ఆయన సూచించారు. శనివారం మరిపెడ మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వార్డుల సభను ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సన్యాసయ్య మాట్లాడుతూ తెల్ల రే షన్ కార్డులు, గ్యాస్ కనెక్షన్, రైతు భరోసా, మహాలక్ష్మి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, అధికారులు, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-నెల్లికుదురు



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయాసం దరఖాస్తులను ప్రజల వద్ద నుండి తీసుకుంటున్నామని ఆ గ్రామ సర్పంచ్ బుజ్జి వెంకన్న ఎంపీటీసీ వేసాల కృష్ణయ్య కాంగ్రెస్ పార్టీ సంధ్య తండా నాయకుడు బాలాజీ నాయక్ అన్నారు మండలంలోని వావిలాల కాసియా తండా గ్రామంలో ఎంపీడీవో శేషాద్రి టీం హనుమాన్ నగర్ తండా నల్లగుట్ట తండాలో తాసిల్దార్ కోడి చింతల రాజు టీం సభ్యత కలిసి అభయా హస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల అభివృద్ధి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అభయాసం 6 గ్యారంటీలను వర్తింపచేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వం ఇచ్చే గ్యారెంటీ పథకాలలో ఆ ఫామ్ నింపి మీ వద్దకు వచ్చిన అధికారులకు అందజేయాలన్నారు. పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషాద్రి, తహసీల్దార్ రాజు, ఎంపిఓ బండారు పార్థసారథి, మండల వ్యవసాయ అధికారి రవీందర్ రెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్ నాగమణి, టీచర్ పద్మ, పంచాయతీ కార్యదర్శి చందనతో పాటు టీం సభ్యులు, వివిధ గ్రామాల కార్యదర్శులు, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ప్రజా పాలన సద్వినియోగం చేసుకోవాలి : తహసీల్దార్ రాము

నవతెలంగాణ-గంగారం



తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారెంటీల పథకాల పేరుతో అభయ హస్తం అందిస్తూ ప్రతి పేదవాడికి తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ప్రజా పాలన కార్యక్రమాన్ని డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు గ్రామ గ్రామాన గ్రామసభ ద్వారా గ్రామ ప్రజల నుండి దరఖాస్తు స్వీకరిస్తు ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శనివారం కోమట్లగూడెం గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజా పాలన సదస్సు నిర్వహించగా కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా గంగారం మండల వైస్ ఎంపీపీ ముడిగ వీరభద్ర పోతయ్య ప్రజా పాలన కార్యక్రమాన్ని సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు. అనంతరం అధికారులకు గ్రామ ప్రజలకు సలహాలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రాము, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం

నవతెలంగాణ-లింగాలఘనపురం



బడుగు బలహీన వర్గాల ప్రజల ఆర్థిక అభివృద్ధి లక్ష్యం గా కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన తీసుకోవచ్చిందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఇందిర అన్నారు. శనివారం మండల పరిధిలోని కళ్లెం గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని టిపిసీసీ ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘనపూర్ ఇంచార్జి సింగపురం ఇందిర సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దీలిప్ రెడ్డి, మండల అధ్యక్షులు శివకుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమేష్, ముఖ్య నాయకులు యాదగిరి, నాగరాజు, మోహన్, ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాల అద్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు యువజన నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలోని చీటూరు, కళ్లెం గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలు సర్పంచ్లు ఐల మల్లేశం, ఈరమ్మ అధ్యక్షత వహించారు. చీటూరులో 345దరఖాస్తులు, కళ్లెంలో 721 దరఖాస్తులు వచ్చాయి అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సురేందర్, తహశీల్దార్ వినయలత, ప్రత్యేక అధికారి లత, ఎంపిఓ మల్లికార్జున్, గగఅధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరికి దరఖాస్తులు అందిస్తాం

జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సన్యాసయ్య

నవతెలంగాణ-తొర్రూరు



అభయాసం గ్యారెంటీ ల కొరకు అర్హులైన ప్రతి ఒక్కరికి దరఖాస్తులు అందజేస్తామని మున్సిపాలిటీల నోడల్ అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సన్యాసయ్య తెలిపారు. శనివారం తొర్రూరు మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో 9వ వార్డుకు సంబంధించి దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమంకు మున్సిపల్ నోడల్ అధికారి, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య పాల్గొని మాట్లాడారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని సభలో చదివి వినిపించారు. అర్హులైన వారికి ప్రతి ఒక్కరికి దరఖాస్తు అందజేస్తామని, దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం జనవరి ఆరవ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న దరఖాస్తులను జిరాక్స్ తీయరాదని అట్టి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.అదేవిధంగా దరఖాస్తు నింపటం తెలియని వారు అధికారులను సంప్రదించాలని అంతేగాని తప్పులు నింపి దరఖాస్తులు వృధా చేయరాదన్నారు. ప్రజా ప్రతినిధులు కూడా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని సజావుగా కొనసాగేందుకు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, మున్సిపల్ కమిషనర్ సరస్వతి, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు ప్రింటర్ స్కానర్ బహూకరణ

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 1991, 1992వ పూర్వ విద్యార్థుల బ్యాచ్ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు స్కానర్ ఒక ప్రింటర్ అందించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీవన్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం పూర్వ విద్యార్థులు కలిసి పాఠశాలకు అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆశోద భాస్కర్ పెరుమాండ్ల యాదగిరి సింగంశెట్టి వెంకన్న అండం కృష్ణ మాట్లాడుతూ గతంలో మేము ఈ ప్రభుత్వ పాఠశాలలో విద్యా అభ్యసించామని ఈరోజు ఒక స్థాయిలో ఎదగామన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ప్రతి వ్యక్తి ఏదో ఒక స్థాయిలో ఎదగాలన్నారు. చదువుకున్న పాఠశాలకు, గురువులకు, తల్లి దండ్రులకు పేరు ప్రఖ్యాతలు ఇచ్చే విధంగా విద్యార్థులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యాకోబు, లోకేష్, మధుకర్, శంకర్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నిబంధనలు అతి ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటాం

నవతెలంగాణ-గార్ల



నూతన సంవత్సర వేడుకల సందర్భంగా అనుమతులు లేకుండా డీజేలు పెట్టడం,మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు పెట్టి చర్యలు తీసుకుంటామని ఎస్సై ఎన్.జీనత్ కుమార్ హెచ్చరించారు. స్థానిక రక్షకభట నిలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మద్యం త్రాగి శాంతి భద్రతలకు భంగం కలిగించడం, డిసెంబర్ 31న రాత్రిరోడ్లపై సంచరిో స్తచట్టరీత్యాచర్యతీసుకుంటామన్నారు. నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొని మీ కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండాలని ఆశించారు. చట్టాన్ని అతి ఆక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

మానుకోటలో మార్పు చూపిస్తా : ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



నిరంకుశ నిర్బంధ పాలనతో విసిగి వేసారిన ప్రజలు మార్పు కోరుతూ తన గెలిపించాలని వారి ఆశలు ఆకాంక్షల మేరకు మానుకోటలో మార్పు చేసి చూపిస్తానని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు.శనివారం మహబూబాబాద్ మండలం ముడుపుగల్లు సోమలతండ గ్రామపంచాయతీలలో ప్రజాపాలన సభలో ఎమ్మెల్యే మురళి నాయకను స్థానిక ప్రజలు శాలువాగాపి పూలదండలు వేసి ఘనంగా సన్మానించారు ముడుపుగల్లు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను సందర్శించి హెచ్ఎం కళ్లెం వీరారెడ్డితో మాట్లాడి పాఠశాల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడారు.తవ సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలను అధికారులు సానుకూల దృక్పథంతో సహనంతో వినాలని సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు. ప్రజలు చెప్పే సమస్యలను ప్రజలు ఎప్పటికప్పుడు నోట్ బుక్లో రాసుకోవాలని పరిష్కారానికి కృషి చేయాలనిన్నారు. ప్రభుత్వం ప్రజాపాలన దరఖాస్తుల అభయ హస్తం పథకాల అమలు కోసం చాలా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సవరణ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు అవసరమైనన్ని దరఖాస్తులన్నీ ముదిరించినామని ఎవరు బ్లాక్లో కొనరాదని జిరాక్స్ తీయరాదని సూచించారు.ఎవరైనా రఖాస్తు విక్రయించినట్లు తెలిస్తే వారిపై చట్ట రీత్యాచార్యులు తీసుకుంటామని తెలిపారు.ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా దరఖాస్తు ఫారం నింపాలని తప్పులు నింపరాదని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇస్లావత్ బాలాజీ నాయక్, ఎంపీటీసీ భూక్యా రాంచందర్ నాయక్. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు ఎమ్ఆర్ఓ భగవాన్ రెడ్డి, ఆర్డీఓ అలివేలు,ఎంపీటీసీ భూక్యా రాంచందర్, సర్పంచ్ ఇస్లావత్ బాలాజీ, ఉప సర్పంచ్ భూక్యా సుజాత అమర్సింగ్, సింగల్ విండో చైర్మన్ ఈరమ్మ, వార్డ్ మెంబెర్స్, పాల్గొన్నారు.

అందరికీ అరు గ్యారంటీలు : ఎమ్మెల్యే కోరం కనకయ్య

నవతెలంగాణ-గార్ల



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజల ప్రజా పాలన గ్రామసభలు శనివారం మండలంలోని పోచారం, కోట్యానాయక్ తండా, బాలాజీతండా,శేరిపురం పంచాయతీలలో నిర్వహించి దరఖాస్తు దారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా పోచారంలో సర్పంచ్ భూక్య మోతీలాల్ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే రెండు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని మరో నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తులు స్వీకరించి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తామని పునరుద్ఘాటించారు. గ్రామ సభలో ప్రజలు ఇబ్బందులు పడకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. సభలలో జెడ్పీటీసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ, సర్పంచ్లు, ఎంపిటీసిలు బానోత్ శ్రీను,రత్నావత్ శంకర్, డి.సక్రు, మన్నెపల్లి సుగుణాదేవి, బట్టు నాగరాజు, గార్ల-బయ్యారం సిఐ బాబురావు, ఎస్సై జీనత్ కుమార్,అధికారులు రవీందర్, స్వాతి బిందు, రజని,రమేష్, వెంకటేష్, కిరణ్,నరసింహారావు, ఉప సర్పంచ్ భాస్కర్ రావు తదితరులు ఉన్నారు.

రేషన్ షాపు ఏర్పాటు చేయాలని వినతి

మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా రేషన్ షాపును ఏర్పాటు చేసేలా కృషి చేయాలని గ్రామ ప్రజలు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కు వినతి పత్రం అందించారు.శనివారం పినిరెడ్డిగూడెం గ్రామానికి వచ్చిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ను కాంగ్రెస్ నాయకులు శాలువతో ఘనంగా సత్కరించారు.

విద్యా భారతిలో ఘనంగా రంగోలి



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మండలంలోని జమాల పెల్లి విద్యా భారతి పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా రంగోలి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరోత్తం రెడ్డి తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణలో విద్యార్థులు రంగురంగుల ముగ్గులు వేసి భవిష్యత్తు భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా త్రాగునీరు గాలి వాతావరణం ప్రకృతిని పరిరక్షించాలని రంగురంగుల ముగ్గుల రూపంలో వివరించినట్లు తెలిపారు. రంగురంగుల రంగవల్లులతో నూతన సంవత్సర 2024కు ఘనంగా స్వాగతం పలికారు. రాబోయే సంక్రాంతి పండుగ వేడుకలను కూడా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాంటెండెంట్ తక్కెళ్ళపల్లి విజిత ప్రభాకర్రావు మాట్లాడారు. నూతన సంవత్సరంలో విద్యార్థులు లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని క్రమశిక్షణతో ముందుకు సాగాలని భవిష్యత్తును బంగారం ఏం చేసుకోవాలని ఐక్యంగా ఆరోగ్యంగా ఐశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

- **ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్**

నవతెలంగాణ-గూడూరు

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని. ఇచ్చిన హామీల ప్రకారం తప్పక అన్ని అమలు చేస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు మండలంలోని బొద్దుగొండ, లక్ష్మం పురం గ్రామపంచాయతీలో ప్రజా పాలన ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నిర్దేశించి మురళి నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పదేళ్ల పాటు ప్రజలు పలు సమస్యలతో సతమతమయ్యారని సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నానని, ఎవరు అధైర్య పడవద్దు దరఖాస్తులన్నీ స్వీకరిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముక్క లక్ష్మణ రావు, లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ లింగయ్య నాయక్, ఎంపీటీసీ వేం వాసుదేవారెడ్డి, ఎంపీడీవో రోజా రాణి స్పెషల్ ఆఫీసర్లు, అధికారులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి





- **ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు**

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 7000 వేల కోట్ల పెండింగ్ స్కాలర్షిప్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం కొరివిలో డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్జాటోత్ రాంచంద్రు నాయక్కి వినతిపత్రం అందజేశారు. మధు మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులు పైన సవితి తల్లి ప్రేమ చూపించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఐనా వాటిని విడుదల చేయాలన్నారు. స్కాలర్షిప్లు దాదాపు 4 సంవత్సరాల నుండి పెండింగ్లో ఉండడం వలన పేద విద్యార్థులకు చదువు అందని ద్రాక్షగా అవుతుందన్నారు.పేద విద్యార్థులు స్కాలర్షిప్ల మీద ఆధారపడి చదువు సాగిస్తున్నారు.. దానితో పాటు డోర్నకల్ నియోజకవర్గంలో విద్యారంగ సమస్యలు పెద్ద మొత్తంలో ఉన్నాయి. ఇంతకు ముందు రెడ్యా నాయక్ ఈ నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేశారు. ఈ నియోజకవర్గం ఉన్న స్థానిక పాఠశాలలోని సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి గంద సిరి జ్యోతి బసు, కురవి మండల అధ్యక్షుడు వీరెందర్ నాయకులు అనిల్, మహెష్, వినయ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

దేశంలో అందరికీ శాస్త్రీయ విద్యా విధానం అందించాలి : జిల్లా కార్యదర్శి కే.సాయికుమార్

దేశంలో అన్ని వర్గాల విద్యార్థులకు శాస్త్రీయ విద్యా విధానం అందించాలని విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ అలుపెరగని పోరాటాలు చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కే.సాయికుమార్ అన్నారు. శనివారర్ ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వివేకానంద సెంటర్లో స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం జెండా జిల్లా కార్యదర్శి కేలోత్ సాయికుమార్ చేతులమీదుగా ఎగరవేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సాయికుమార్ మాట్లాడుతూ దేశంలో అందరికీ సమానమైన విద్య, సమానమైన హక్కుల, ఉపాధి అవకాశాల కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని కునియాడారు. 1970 కేరళ రాష్ట్రంలోని త్రివేంద్ర నగరంలో మొట్టమొదటి సారిగా అధ్యయనం పోరాటం అనే నినాదాలతో ఏర్పడి, చదువుతూ పోరాడు, చదువుకై పోరాడు, విద్యారంగ సమస్యల పరిష్కారానికై పోరాడు అని అనేక ఉద్యమాలు పోరాటాలకు నాంది పలికి విజయాలు సాధించిన ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు కానీ నేడు బిజెపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత విద్యలో మతోన్మాదాన్ని, కాషాయకరణను చొప్పించే ప్రయత్నం చేస్తుంది అని విమర్శించారు నూతన విద్యా విధానం 2020 పేరుతో విద్యలో కులాన్ని , మతాన్ని చెప్పిస్తున్నారని నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని కోరారు. శాస్త్రీయమైన విద్య ఈ నూతన విద్యా విధానంలో లేదని వారు తెలిపారు. కేవలం మతం, మూఢనమ్మకాలు ఇందులో ఉన్నాయని తెలిపారు. కనీసం పీహెచ్డీ చేస్తున్న విద్యార్థులకు ఫెలోషిప్ల ఇవ్వక జ్యోతిష్యం, భూతవైద్య కోర్సులు ఈ నూతన విద్యా విధానంలో విశ్వవిద్యలయలలో తీసుకొస్తున్నారని దీనిని ఎస్ఎఫ్ఐగా పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని వారు తెలిపారు.

డివిజన్ కార్యదర్శి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా సంక్షేమం హాస్టల్లోవిద్యార్థులకు మెస్ ఛార్జీలు, దుప్పట్లు, ప్లేట్స్ ఇవ్వాలి, నూతన హాస్టల్స్ ఏర్పాటు చేయాలని అనేక ఉద్యమాలు చేసి విజయాలు సాధించిన ఘనత ఎస్ఎఫ్ఐదని వారు తెలిపారు. అదే విధంగా భవిష్యత్తులో జిల్లా వ్యాప్తంగా వున్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి, పెండిగ్లో వున్న స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి అని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శిలు బానోత్ సింహాద్రి, పట్టణ నాయకులు రాజేష్, జస్వంత్, అది, చందు, శ్రీకర్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానించిన వైద్య సిబ్బంది

నవతెలంగాణ-గూడూరు

మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయకులు బొద్దుగొండ వైద్య సబ్ సెంటర్లో సిబ్బంది శాలువాతో సన్మానించారు. బొద్దుగొండ గ్రామంలో రైతు వేదికలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణకు విచ్చేసిన ఎమ్మెల్యే మురళి నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు శ్రీలత, రజిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ఆశ్రమ పాఠశాలలో ప్యానల్ టీం పరిశీలన

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని మట్టేవాడ గ్రామంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం విద్యార్థులకు అందిస్తున్న విద్య, పలు సౌకర్యాలపై ప్యానల్ టీం లీడర్ ప్రధానోపాధ్యాయులు డి ఎస్ శర్మ పరిశీలించారు విద్యాభివృద్ధి నైపుణ్యాలను పిల్లలకు ఏ విధంగా అందిస్తున్నారు, తరగతి గదుల పరిశుభ్రత, వంటశాల పరిశీలన, విద్యార్థులకు నాణ్యమైన విద్య,ఆహారం, మౌలిక సౌకర్యాలు, పదవ తరగతి విద్యార్థులకు 100% ఉత్తీర్ణత అయ్యేవిధంగా చేపడుతున్న ఉపాధ్యాయములు తీసుకుంటున్న చర్యలు, పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులు, ఆశ్రమం పాఠశాలకు సంబంధించిన పలాంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఏసిఎంఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈరులాల్, ప్యానల్ టీం సభ్యులు ఈసం స్వామి , హరి సింగ్, అనురాధ, రమణ ,హరినాథ్ ,బద్రీలాల్, మోహన్, డిప్యూటీ వార్డెన్ దారం శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాజు ,శ్యామల, రమేష్, దేవుల, కోటియా, వీరస్వామి వీరన్న ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి : మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున

నవతెలంగాణ-జనగామ

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున కోరారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శనివారం జనగామ పట్టణంలోని 1, 2, 12వ వార్డుల్లో మున్సిపల్ చైర్ పర్సన్ పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను లబ్ధి పొందాలన్నారు.

మంత్రి సీతక్కను కలిసిన రేవంత్‌రెడ్డి యువసేన జిల్లా అధ్యక్షుడు

నవతెలంగాణ-భూపాలపల్లి



తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి నీటి సరఫరా శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రేవంత్ రెడ్డి యువసేన జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎస్పీ కె.సాగర్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి శాలువాతో సన్మానించారు. ఆయన వెంట అనిల్, పవన్ కుమార్‌లు ఉన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీపీ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ రాణి బాయి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ దరఖాస్తుతో పాటుగా తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డు జత చేస్తే సరిపోతుందని వివరించారు. రేషన్ కార్డు లేని వారు సైతం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అన్న విషయం ప్రజలందరూ గమనించాలని విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



సీఎంఆర్ రైస్ డెల్వరీ జరిగేలా చర్యలు తీసుకోవాలి


కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

నిర్దిష్ట నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ సకాలంలో సీఎంఆర్ రైస్ డెలివరీ జరిగేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు పౌర సరఫరాల శాఖ అధికారులతో కష్టం మిల్లింగ్ రైస్ వానాకాలం యాసంగి పై రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రధాన కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వానకాలం ,యాసంగి 2022-23 సంవత్సరానికి సంబంధించి మిల్లర్లకు కేటాయించిన ధాన్యం రైస్ మిల్లులు పూర్తి సామర్థ్యం మేర నిర్వహించి, రైస్ ఉత్పత్తిలో వేగం పెంచి లక్ష్యం మేరకు సిఎంఆర్ రైస్ డెలివరీ చేయాలనీ, సకాలంలో సీఎంఆర్ రైస్ డెలివరీ జరిగే విధంగా జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖ అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కే. వెంకటేశ్వర్లు జిల్లా పౌర సరఫరాల అధికారి నర్సింగరావు, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ రాఘవేంద్ర, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లారీలతో.. స్తంభించిన ట్రాఫిక్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



అధికలోడు ఇసుక లారీలతో రోజురోజుకు సమస్య తీవ్రమవుతుంది. రహదారులు గుంతలుగా ఏర్పడి చిద్రమవుతున్నాయి. ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది. శనివారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం నుండి చెక్‌పోస్ట్ వరకు ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. ఆర్టీసీ వాహనాలు ,ఇసుక లారీలు రోడ్డుపై ఉండిపోవడంతో గంటలు తరబడి ద్విచక్ర వాహనదారులు, ప్రైవేట్ వాహనదారులు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాగా చెక్‌పోస్ట్ నుండి ఐటీడీఏ మూల వరకు రహదారి పూర్తిగా ధ్వంసం అయింది. దీంతో రోడ్డు పొడవునా దుమ్ము లేస్తుండటంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అధిక లోడుతో వస్తున్న ఇసుక లారీలు ఇతర వాహనాలకు ఏమాత్రం కూడా వెళ్లడానికి సౌకర్యం కల్పించకపోవడంతో ఆర్టీసీ బస్సులు, కార్లు ఇతర వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మూలమలుపుల వద్ద పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రోడ్డు పొడవునా గుంతలు ఏర్పడి వాహనాలు ఎక్కడ అదుపుతప్పి పడిపోతాయో అర్థం కాని పరిస్థితి దాపురించింది. ఇంత జరుగుతున్న ఆర్‌అండ్ బి, నేషనల్ హైవే అధికారులు పాలకులు కాని పట్టించుకోకపోవడం శోచనీయం.

లబ్ధిదారులు దరఖాస్తులను సకాలంలో సమర్పించాలి: జెడ్పీ సీఈవో

నవతెలంగాణ-ఏటూర్ నాగారం ఐటిడిఏ



మండలంలో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల వద్ద లబ్ధిదారులు దరఖాస్తులు సకాలంలో అందించాలని జెడ్పీ సీఈఓ ప్రసూనరాణి అన్నారు. శనివారం మండలంలోని రొయ్యూర్, శంకరాజుపల్లి గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆమె హాజరై దరఖాస్తు దారుల నుంచి పత్రాలను స్వీకరించారు. వారికి ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలను అర్హులైన లబ్ధిదారులు పొందడానికి ప్రభుత్వం ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈకార్యక్రమంలో సీఐ రాజు, ఎంపీడీఓ కుమార్, తహశీల్దార్ సృజన్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

జనరల్ కౌంటర్ ఏర్పాటు

ఎలాంటి ఆదారాలు లేని వ్యక్తులు కూడా దరఖాస్తు చేసుకునే విధంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చర్యలు తీసుకుంది. తమకు నూతనంగా వివాహం జరిగిందని, తాము ఇక్కడే జీవిస్తున్నామని, మాకు ఎలాంటి ఆధారం లేదని వినతులు ఇచ్చే వారికోసం ప్రజాపాలన కౌంటర్ల వద్ద జనరల్ కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. దీనివల్ల ఎలాంటి ఆధారాలు లేని వ్యక్తులు సైతం ఇక్కడ దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కలిగింది. దీంతో ప్రజలు ఎలాంటి అసంతృప్తికి లోనవ్వకుండా నేరుగా దరఖాస్తులను సమర్పించి వారి వివరాలను నమోదు చేసుకుంటున్నారు.

ప్రజాపాలన కేంద్రాలను సందర్శించిన అడిషనల్ ఎస్పీ

నవతెలంగాణ-రేగొండ:

మండల కేంద్రము తో పాటు బాగిర్తి పేట, దుంపిల్లపల్లి గ్రామాల్లో జరుగుతున్న ప్రజా పాలన కేంద్రాలను శనివారం భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ ఆంగోతు. నరేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణల కేంద్రాల వద్ద ప్రజలు క్యూ పద్ధతి పాటించి తమ యొక్క దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఇవ్వాలని సూచించారు. ప్రజా పాలన దరఖాస్తు కేంద్రాల వద్ద సమయానం పాటిస్తూ అధికారులకు సహకరించాలని ప్రజలకు ఆయన తెలియజేశారు. ఈకార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఆర్ ఐ నరేష్, రేగొండ రెండవ ఎస్సై మాధవ్, ఏఎస్ఐ ప్రభాకర్, పోలీస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ఏజెన్సీలలో ఈ కేవైసీ కి సంబంధం లేదు

నవతెలంగాణ-గణపురం



కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రూ.500 కే గ్యాస్ కనెక్షన్ కు గ్యాస్ ఏజెన్సీలలో ఈ కేవైసీ కి ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్ అన్నారు శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత్ గ్యాస్ లో ఈ కేవైసీ చేపించకపోతే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న రూ.500 కే గ్యాస్ సిలిండర్ రాదని ప్రజలకి తప్పుడు ప్రచారం ఇవ్వడం సరికాదన్నారు. గ్యాస్ ఏజెన్సీలో నిర్వహించే ఈ కేవైసీకి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకానికి ఎలాంటి సంబంధం లేదని గ్యాస్ ఏజెన్సీలో ఈ కేవైసీ అనేది ఇంకా ఆరు నెలల వరకు అప్‌డేట్ చేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రజలు తొందరపడి తమ తమ పనులు వదిలిపెట్టుకొని గ్యాస్ ఏజెన్సీల వద్ద క్యూలైన్ కట్టడం మానుకోవాలన్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందజేస్తాం.. ములుగు జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా..



ప్రజాపాలన కార్యక్రమంలో మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క





నవతెలంగాణ-ములుగు

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందజేస్తామని, ములుగు జిల్లా అభివృద్ధికి కషి చేస్తానని రాష్ట్ర పంచాయితీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ములుగు మండలం బండారు పల్లి గ్రామం గిరిజన భవన్‌లో జరిగిన ప్రజా పాలన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రజా పాలన కార్యక్రమాన్ని శనివారం పంచాయితీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించి విజయవంతం చేసే విధంగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో గ్రామీణ స్థాయి నుండి అభివృద్ధి జరిగే విధంగా క్షేత్ర, మండల, జిల్లా స్థాయి అధికారులు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని ఆదేశించారు. ఈనెల 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా బాలికలు, మహిళలకు ఉచిత రవాణా సౌకర్యాన్ని లాంఛనంగా ప్రారంభించడంతో పాటు రూ.5 లక్షల ఉన్న రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం పరిమితిని రూ.10 లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు. ఈక్రమంలో ఈనెల 28వ తేదీ నుంచి జనవరి 6, 2024 వరకు మహాలక్ష్మి రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ఇందుకుగాను పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ములుగు జిల్లాలో ప్రజల స్థితిగతులకు అనుగుణంగా సర్వతో ముఖాభివృద్ధి కొరకు కృషి చేయాలని, ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం మనం చేసే కృషితో ప్రజల గుండెల్లో ఉండిపోతామన్నారు.

ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఎ పిఓ అంకిత్ తో పాటు జిల్లా అధికార యంత్రాంగం ప్రజా ప్రతినిధి లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా, బ్లాక్ మండల, గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకు పాలనే ప్రజా పాలన

గోవిందరావుపేట:

ప్రజలెవరూ తమ పనులు మానుకొని కార్యాలయాల చుట్టూ తిరిగకూడదనే ఉద్దేశంతోనే వారి వారి గ్రామపంచాయతీలలో ప్రజల వద్దకు పాలనే ఇప్పుడు మనం నిర్వహిస్తున్న ప్రజా పాలన అని ములుగు ఎమ్మెల్యే రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) అన్నారు. శనివారం మండలంలోని పస్రా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సీతక్క ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న 6 గ్యారంటీలు ప్రజలందరికీ అర్హులైన వారందరికీ అందాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఎవరు కంగారు పడకుండా నిధానంగా అధికారుల సహాయంతోనే సంబంధిత పత్రాలను పూర్తిచేసి కౌంటర్ ఫైల్ తీసుకోవాలన్నారు. ప్రజలకు ఏ హామీలు అయితే ఇచ్చామో ఆహామీలను నూటికి నూరు శాతం నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తామన్నారు. దరఖాస్తులు నింపడంలో ఇబ్బందులు తలెత్తితే సహాయపడేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని వారి సహాయ సహకారాలు తీసుకొని తప్పులు లేకుండా దరఖాస్తులు పూర్తి చేసి ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా గత ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలు వారి అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన జిమ్ పరికరాలను సీతక్క ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటీడీఏ పీవో అంకిత్, ఆర్డీవో సత్యపాల్ డిపిఓ వెంకయ్య బి డబ్ల్యు ఓ అధికారి ఈ పి ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలు అందిస్తాం

నవతెలంగాణ-తాడ్వాయి/ములుగు:

మారుమూల ప్రాంతాలలో ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలు అందిస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖామంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ములుగు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతం లో మంత్రి పర్యటించారు. తాడ్వాయి మండలం మొండ్యాలతొగులో మంత్రి సీతక్క గిరిజనుల నుంచి ప్రజా పాలన దరఖాస్తులు స్వయంగా స్వీకరించారు. మంత్రి డాక్టర్ సీతక్క మాట్లాడుతూ రాష్ట్రం లో ఏ మారుమూల ప్రాంతం అయినా ప్రజాపాలన కార్యక్రమం అందుబాటులో ఉంటుందన్నారు. ప్రత్యేకంగా గుత్తి కోయ గ్రామాలపై అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు బస్‌లలో ఉచిత ప్రయాణం అందించామని అలానే మిగతాఐదు పథకాలు కూడా అందిస్తామన్నారు. అనంతరం జలగలంచా గుత్తి కోయ గూడెం లో దరఖాస్తులను స్వీకరించి గిరిజనులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి గిరిజనులతో మాట్లాడుతూ మి పిల్లలు ఏ పౌష్టిక ఆహారం అయితే ఇష్టంగా తింటారో ఆఆహార పదార్థాల గూర్చి స్థానిక అంగన్‌వాడీ టీచర్‌కు గాని సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వం మీరు ఇష్టంగా తినే పౌష్టిక ఆహారం అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. త్వరలోనే లోనే అంగన్వాడి కేంద్రాలకు నూతన భవనాలు నిర్మించుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుదంన్నారు. జిల్లాకు వచ్చిన హెచ్‌డీఎఫ్‌సీ కంపెనీ, టాటా గ్రూప్ సంస్థ ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గిరిజనుల జీవన ప్రమాణాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గాష్ ఆలం, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్, జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ, హెచ్‌డీఎఫ్‌సీ కంపెనీ, టాటా గ్రూప్ సంస్థ, డిడబ్ల్యు ఓ ఈపి ప్రేమలత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పాలన: మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు

అభయ హస్తం పథకానికి అర్హులందరూ దరఖాస్తులు చేసుకోవాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు/మహదేవ్‌పూర్



కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల వద్దకే పాలన ఉంటుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం కాటారం మండలం ధన్వాడ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాలు హాజరయ్యారు. ఈసందర్భంగా దుద్దిళ్ల మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల ముందుకు తీసుకొచ్చిందన్నారు.తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న నమ్మకంతో ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించారని తెలిపారు.ఆరు గ్యారెంటీ పథకాలకు సంబంధించిన అప్లికేషన్ పత్రాలను గ్రామాలలో ఏర్పాటు చేసిన కౌంటర్ల లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఇప్పటికే మహాలక్ష్మి పథకంలో బాగంగా మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి తీసుకొచ్చిందని, అదేవిధంగా ఆరోగ్య శ్రీ రూ.2లక్షల నుండి రూ.10లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు.రానున్న కొద్ది రోజుల్లో మరో 2 గ్యారంటీ పథకాలను అమలులోకి తీసుకొస్తామని తెలిపారు.ప్రజా పాలన విజయ వంతం చేయడానికి అధికారులు ఎంత రాత్రి అయినా సరే ప్రజల దగ్గర నుండి అభయ హస్తం దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అధికారులకు ప్రజలు సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



యువతకి స్కిల్స్ ట్రేనింగ్, టూరిజం డెవలప్‌మెంట్‌కి సహకరించాలి: కలెక్టర్ ఇలాత్రిపాఠి

హెచ్‌డీఎఫ్‌సీ కంపెనీ, టాటా గ్రూప్ సంస్థ ప్రతినిధుల జిల్లా పర్యటన

నవతెలంగాణ-ములుగు

యువతకి స్కిల్స్ ట్రైనింగ్, టూరిజం డెవలప్మెంట్ కి సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. శనివారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కలెక్టర్ ఇలా త్రిపాఠి, హెచ్‌డీఎఫ్‌సీ కంపెనీ, టాటా గ్రూప్ సంస్థలకు గిరిజన జిల్లా అయిన ములుగు జిల్లా యొక్క స్థితి గతులను విద్యా వైద్య ఉపాధి, జీవనాధార పరిస్థితులపైన పంచాయతి రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖామంత్రి దనసరి అనసూయ సీతక్క సమక్షంలో ప్రెజెంటేషన్ ఇచ్చారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా వైద్య రంగంలో కొత్త సబ్ సెంటర్‌ల నిర్మాణం, ఆశా వర్కర్లలకు ట్రైనింగ్, అంగన్‌వాడీ పిల్లలకు పౌష్టికహారం, యువతకి స్కిల్స్ ట్రైనింగ్, టూరిజం డెవలప్‌మెంట్‌కి సహకరించాలని కలెక్టర్ కోరారు.అలాగే ఇన్‌స్పైర్ మీడియా సంస్థ వారు భక్తులకు కొత్త అనుభూతినిచ్చే సమ్మక్క- సారక్క జాతర కోసం 3డి మ్యాపింగ్‌ను అమలు చేయడంపై చర్చించారు. ఈమ్యాపింగ్ ద్వారా మేడారం సమ్మక్క-సారక్క జాతర చరిత్రపై భక్తులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, జాతర ప్రత్యక్ష ప్రసారానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఐటిడిఏపీఓ అంకిత్, అదనపు కలెక్టర్ పి.శ్రీజ, హెచ్‌డీఎఫ్‌సీ కంపెనీ ప్రతినిధి విశాల్, ఆర్డిఓ కె.సత్యపాల్ రెడ్డి, డిఆర్‌డీఓ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కేసులలో రాజీ మార్గమే రాజ మార్గం: ఎస్పీ



నవతెలంగాణ-ములుగు

పోలీస్ కేసులలో రాజీమార్గమే రాజ మార్గమని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. ములుగు జిల్లా పోలీసు జాతీయ లోక్ అదాలత్ లో పోలీసు సూపరింటెండెంట్ గౌష్ ఆలం నివేదికను సమర్పించారు. ఇప్పటి వరకు మొత్తం 292 ఐపిసి కేసులు, మొత్తం 630 ఈపెట్టీ కేసులను పరిష్కరించేందుకు గుర్తించడం జరిగిందన్నారు. .జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 172 ఐపీసీ కేసులు పరిష్కరించబడ్డాయి. ఈ కేసుల్లో 57 కేసులు రాజీ పడగా, 108 కేసులు అడ్మిట్‌గా, 7 కేసులు ప్లీబార్‌గేయినింగ్‌గా పరిష్కరించబడ్డాయి. జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 479 ఇ పెట్టీ కేసులు ఈ కేసుల్లో 293 డిఎం యాక్ట్ కేసులు, 137 డిఎమ్ యాక్ట్ కేసులు కాకుండా ఇతర 49 డ్రంక్, డ్రైవ్ కేసులు పరిష్కరించబడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో సెషన్స్ కోర్ట్ జిల్లా జడ్జి లలిత శివ జ్యోతి, జిల్లా ఎస్పి శ్రీ గౌష్ ఆలం ఐపిఎస్, సబ్ కోర్ట్ జడ్జి మాధవి, మేజిస్ట్రేట్ సౌక్యా, రామ్మోహన్ రెడ్డి, డిఎస్పి డిసిఆర్ బి సుభాష్ బాబు, ఎస్ ఐ డిసి ఆర్‌బి కమలాకర్, ఎస్సై వెంకటాపూర్ చల్ల రాజు లు పాల్గొన్నారు.

ప్రజాపాలనకు దరఖాస్తుల వెల్లువ

నవతెలంగాణ-మంగపేట

ప్రజాపాలనలో మూడవ రోజైన శనివారం నాడు అధికారులకు ప్రజల నుండి దరఖాస్తులు వెల్లువెత్తాయి. మూడవ రోజు కమలాపురం, కోమటిపల్లి, పూరేడుపల్లి గ్రామాల్లో కొనసాగిన ప్రజాపాలనకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్జీపెట్టుకుని తమ దరఖాస్తులను ఆయా గ్రామాల ఇంచార్జీలకు అప్పగించారు. మేజర్ గ్రామ పంచాయతీ అయిన కమాలాపురంలో ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి దరఖాస్తు చేసుకున్నారు.

రాఘవపట్నం మేడారం వంతెనను పరిశీలించిన మంత్రి సీతక్క





మరమ్మత్తులకై రూ.40 లక్షల ఫండ్ కేటాయింపు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని రాఘవపట్నం మేడారం రహదారి మధ్యలో దెబ్బతిన్న వెంటనే శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పరిశీలించారు. ఈసందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని వంతెన గురించి, మరమ్మత్తుల గురించి అడిగి విశ్లేషించారు. మరమ్మతుల నిర్మాణం పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించి మరమ్మత్తుల కోసం రూ.40 లక్షలు ఖర్చు చేయాలని వెంటనే కేటాయించారు. జాతర కు వెళ్లి వచ్చే రహదారులు ఎక్కడా కూడా ఇబ్బందులు పడకూడదని సీతక్క అన్నారు. అధికారులు అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ అప్రమత్తంగా ఉండి జాతరలో పొరపాటుల జరగకుండా ఘనంగా నిర్వహించాలన్నారు. మరమ్మతులకు అయ్యే ఖర్చులను తాత్కాలిక మరమతుతలకు సంబంధిత అధికారులతో మాట్లాడి రూ.40 లక్షలను తక్షణమే కేటాయించారు. సీతక్క వంతెనను పరిశీలించి మరమ్మత్తుల కొరకై రూ.40 లక్షల గ్రాండ్ విడుదల చేయడం పట్ల రాఘవపట్నం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. వంతెన వల్ల జరుగుతున్న నష్టాన్ని సీతక్కకు వివరించడం జరిగిందని వెంటనే స్పందించి ఫండ్ కేటాయించడం పట్ల గ్రామస్తులంతా సంతోషంగా ఉన్నామన్నారు.

కొండపర్తి గ్రామానికి త్వరలోనే రోడ్ నిర్మాణం చేపట్టేలా చర్యలు

తాడ్వాయి/ములుగు:

కొండపర్తి గ్రామానికి త్వరలోనే రోడ్ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభకు మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జాతీయ రహదారి నుంచి కొండపర్తి గ్రామానికి త్వరలోనే రోడ్డు నిర్మాణం చేపట్టేలా చూస్తానన్నారు. మారుమూల ప్రాంతాలలో కూడా తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందించాలనే ఉద్దేశంతో ప్రతి ప్రాంతంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అర్హులైన అందరికీ ఆరు పథకాలు అందిస్తామన్నారు. మంత్రి అయిన తర్వాత మొదటి సంతకం అంగన్‌వాడీ టీచర్ల జీతాల పెంపుపై సంతకం చేశానని, త్వరలోనే అంగన్‌వాడీ కేంద్రాలకు నూతన భవనాలు నిర్మిస్తామని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పౌష్టిక ఆహారం అందించేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీ గాష్ ఆలం, ప్రత్యేక అధికారి అలెం అప్పయ్య, బిడబ్ల్యుఓ అధికారి ఈపి ప్రేమలత, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ రవీందర్ ఇంట్లో ఎమ్మెల్సీ కవిత సందడి

భారత జాగృతి అధ్యక్షురాలు కవితకి తేనేటి విందు..

నవతెలంగాణ-ములుగు



భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పోరిక రవీందర్ ఇంట్లో భారత జాగృతి అధ్య క్షురాలు కల్వకుంట్ల కవిత శనివారం సందడి చేశారు. మేడారం సమ్మక్క-సారమ్మలను దర్శించుకోవడానికి వెళుతున్న క్రమంలో ములుగు గట్టమ్మ వద్ద భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు డా.పోరిక రవీందర్ జాగృతి బృందం ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈసందర్భంగా కల్వకుంట్ల కవిత గట్టమ్మ తల్లిని దర్శించుకొని మేడారం వెళ్లి తిరుగు ప్రయాణంలో ములుగు భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు పోరిక రవీందర్ ఇంటికి వచ్చారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులు మంగళహారతితో సాధరంగా ఆహ్వానం పలికారు. కాగా కుటుంబ సతీసమేతంగా కవితకు వస్త్రాలు, శాలువా మేమొంటోను అందజేసి జ్ఞాపకతను చాటుకున్నారు. అక్కడికి వచ్చిన భారత జాగతి ములుగు జిల్లా బృందం కవితతో ఫోటోలు దిగి సందడి చేశారు. అంతేకాకుండా బంధువులు, అభిమానులు తమ సెల్‌ఫోన్‌లో సెల్ఫీ దిగారు. అనంతరం భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు డా.పోరిక రవీందర్ ఇచ్చిన తేనేటి విందును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు మాలోత్ కవిత, పసునూరి దయాకర్, ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, నాగూర్ల వెంకటేశ్వర్లు పోరిక శ్యామలనాయక్, పోమ నాయక్, భారత జాగృతి జిల్లా మహిళా అధ్యక్షురాలు పుర్రి స్వరూప, గొట్టేముక్కుల ఈశ్వరి, పాడ్య కుమార్, రాహుల్ నాయక్, అంతటి రాము, హరీష్ రెడ్డి, గుడిగంటి హరీష్, డాక్టర్ రవీందర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.